తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 13 డిసెంబర్ 2024 | పేజీలు-18


## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



# లగచర్ల రైతుకు బేడీపై సీఎం సీరియస్

- రైతు హీర్యా నాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆస్పత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై సీఎం ఆగ్రహం
- రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సిన అవసరం ఏంటని అధికారులపై సీఎం ఫైర్
- ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ





హైదరాబాద్

లగచర్ల రైతుకు బేడీల ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. రైతు హీర్యా నాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆస్పత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి అధికారులను ఆరా తీశారు. రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సిన అవసరం ఏంటని అధికారులపై సీఎం ఫైర్ అయ్యారు. ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి చర్యలను సహించేదిలేదని - మిగతా3లో

# ఉద్యోగుల సమయపాలనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



- అమలులోకి వచ్చిన ఫేషియల్ రికగ్నేషన్ అటెండెన్స్
- మధ్యాహ్నం 12 గంటలు దాటినా కొందరు ఉద్యోగులు విధులకు హాజరు కాకపోవడంపై మంత్రులు ఆగ్రహం
- ఫేస్ రికగ్నిషన్‌కు సంబంధించి సీఎస్ శాంతి కుమారి ఇప్పటికే ఆదేశాలు

హైదరాబాద్

తెలంగాణ సచివాలయంలో గురువా రం నుంచి ఫేషియల్ రికగ్నేషన్ అటెండెన్స్ అమలులోకి వచ్చింది. మధ్యాహ్నం 12 గంటలు దాటినా కొందరు ఉద్యోగులు విధులకు హాజరు కాకపోవడంపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఉద్యోగుల సమయపాలనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఫేస్ రికగ్నిషన్‌కు సంబంధించి సీఎస్ శాంతి కుమారి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఇకపై - మిగతా3లో

# మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌దే నిర్ణయం



ఢిల్లీ

మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలకు మల్లు భట్టి విక్రమార్క ఇవాళ(గురువారం) ఢిల్లీలో అల్పాహారం ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఢిల్లీలో ఈరోజు రాహుల్ గాంధీని కలవలేదని అన్నారు. తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదని చెప్పారు. - మిగతా3లో

# అభివృద్ధికి... శిలాతోరణం “మైనంపల్లి”



- వందేళ్ళ మహాదేవాలయంకు నిధుల వరద...
- కరువున్న సీమలో కరుణామయుని సన్నిదికి 29 కోట్లు
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావం తరువాత మెదక్ చర్చికి నిధుల పరుగులు
- 29 కోట్ల 18 లక్షల రూపాయలతో మెదక్ కెతిడ్రల్ చర్చి సుందరీకరణ
- యాత్రికుల సౌకర్యార్థం 24 కోట్ల 50 లక్షల రూపాయలతో వసతి గృహాల నిర్మాణం
- మంచినీటి సరఫరా కోసం 1 కోటి 50 లక్షల రూపాయల మంజూరు
- చర్చి ఆవరణలో ఏసుక్రీస్తు విగ్రహ ఏర్పాటుకు 45 లక్షల రూపాయల మంజూరు
- చర్చి ప్రాంగణంలో సెంట్రల్ లైటింగ్ కు 18 లక్షల 50 వేల రూపాయలు
- చర్చి పరిసరాల్లో సిసి రోడ్లకు 2 కోట్ల 55 లక్షల రూపాయలు
- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

## ఉద్యోగుల సమయపాలనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి

ఫేషియల్ రికగ్నేషన్ విధానంపైనే రోజువారి అటెండెన్స్ నమోదు చేయనున్నారు. గురువారం నుంచి అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ఇది వర్తిస్తోంది.

తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగుల అటెండెన్స్ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో ప్రధానంగా రాష్ట్ర సచివాలయం పాలన విభాగానికి గుండెకాయ లాంటిది. అయితే కొంత మంది ఉద్యోగులు సమయానికి రావడంలేదని, ఇష్టానుసారంగా వస్తున్నారని, 12 గంటల వరకు కూడా కొంతమంది రావడం లేదని.. ఒక వేళ వచ్చినా.. సాయంత్రం 5 గంటలలోపే తిరిగి వెళ్లిపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్.. మంత్రులు కొందరు తమ శాఖల్లోని ఆకస్మిక తనిఖీలు చేశారు. ఉద్యోగులు సమయానికి రావడంలేదని తేలింది. అలా రాని ఉద్యోగుల నుంచి వివరణ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుని ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ అమలులోకి తీసుకువచ్చింది. ఉద్యోగుల సమయపాలన సెక్రటేరియట్ భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఫేస్ రికగ్నేషన్ అమలు నిర్ణయం తీసుకుంది.

## రైతు హీర్యా నాయక్ ఉగ్రవాదా..? లేక దోపిడీ దొంగనా..

### సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు

దేశానికి అన్నం పెట్టే రైతన్న చేతికి బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న లగచర్ల రైతుకు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకువెళ్లడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ఇంత కంటే దారుణం ఏముంటుందని ప్రశ్నించారు. రైతు హీర్యా నాయక్ ఉగ్రవాదా..? లేక దోపిడీ దొంగనా అని నిలదీశారు. రైతుల పట్ల ఎందుకు ఇంత కర్కశంగా వ్యవహరిస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. వాళ్ళ భూములు గుంజుకుంటారు.. తిరగబడితే అరెస్టులు చేస్తారు.. వాళ్ళను ఉగ్రవాదులుగా భావిస్తూ అత్యంత క్రూరంగా వ్యవహరిస్తారని విమర్శించారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం. ఇదేనా మీ ప్రజాపాలన అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. ముమ్మాటికి మీది ప్రజా కంటక పాలన.. రైతు కంటక పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రేవంత్ రెడ్డి క్రూర మనస్తత్వానికి నిదర్శనం : కేటీఆర్

గుండె నొప్పి వచ్చిన రైతన్నకు సంకెళ్లు వేయడం దారుణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి క్రూర మనస్తత్వానికి నిదర్శనమని ఆరోపించారు. హీర్యా నాయక్ కి గుండెల్లో నొప్పి వస్తే వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కుటుంబ సభ్యులకు, బయటకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. సకాలంలో ఆసుపత్రికి తరలించకుండా అమానవీయంగా వ్యవహరించిందని విమర్శించారు.

గురువారం ఉదయం రెండోసారి మళ్లీ గుండెపోటు రావడంతో అతడిని సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకువెళ్లారని పేర్కొన్నారు. ఆయనతో పాటు రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం కూడా తీవ్రమైన ఇబ్బందుల్లో ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. నాయకుడు పట్నం నరేందర్ రెడ్డి కి అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయని వెల్లడించారు. గుండెపోటు వచ్చిన రైతుకు ప్రభుత్వం స్ట్రెచర్ మీదనో, అంబులెన్స్ మీదనో తీసుకురావాల్సి ఉండగా బేడీలు వేసి తీసుకురావడం శోచనీయమని అన్నారు. రాజ్యాంగంలోని 14, 16, 19 ఆర్టికల్స్ ప్రకారం వారి హక్కులను హరించడమే నని స్పష్టం చేశారు. నూతన క్రిమినల్ చట్టం బిఎన్ఎస్ఎస్ ప్రకారం కూడా, పోలీస్ మాన్యువల్స్, జైల్ మాన్యువల్స్ ప్రకారం అండర్ ట్రయల్స్ ఖైదీల హక్కులను హరించడమేనని వెల్లడించారు

## మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌దే నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి

ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందని చెప్పారు. హైడ్రాకు ధనిక, పేద అన్న తేడా లేదని స్పష్టం చేశారు. ఎవరు చెరువులను ఆక్రమించిన వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. రైతు భరోసాను సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించామని అన్నారు. రైతులకు ఇచ్చే బోనస్‌లో రైతు భరోసా, రుణమాఫీ కన్నా ఎక్కువ లబ్ధి రైతులకు చేకూర్చుతుందని మల్లు భట్టి విక్రమార్క వివరించారు.

తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదని గుర్తుచేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీ రూల్స్ మార్చారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు 11 నెలల్లో రూ.64 వేల కోట్ల అసలు వడ్డీ కట్టామని తెలిపారు. రాష్టం ఏర్పడే నాటికి ఏడాదికి రూ.6400 కోట్లు ఉంటే ఇప్పుడు ఏడాదికే రూ.64 వేల కోట్లు కట్టాల్సి వచ్చిందనిమల్లు భట్టి విక్రమార్కతెలిపారు. తమ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టింది అందుకే ప్రచారంలో వెనుకబడ్డమని అన్నారు. పదేళ్ల తర్వాత హాస్టళ్లకు ఇచ్చే డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. డిసెంబర్ 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్స్‌లో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ పాలన కంటే మెరుగైన పాలన తమ ప్రభుత్వంలో అందిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## లగచర్ల రైతుకు బేడీపై సీఎం రేవంత్ సీరియస్

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్ల, పోలేపల్లిలో ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై గ్రామస్తులు దాడికి పాల్పడం సంచలనంగా మారింది. ఈ ఘటనలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, ప్రధాన నిందితుడు సురేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అలాగే కలెక్టర్‌పై దాడికి పాల్పడిన కొందరు లగచర్ల రైతులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో రైతు హీర్యానాయక్ ఒకరు. ఈ రైతు ప్రస్తుతం కంది సెంట్రల్ జైలులో ఉన్నాడు. అయితే గత రాత్రి(బుధవారం) హీర్యాకు ఛాతిలో నొప్పి రావడంతో అతడిని జైలు అధికారులు సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈరోజు కూడా మరోసారి వైద్య పరీక్షల నిమిత్తం హీర్యానాయక్‌ను సంగారెడ్డి జనరల్ ఆస్పత్రికి జైలు అధికారులు తీసుకొచ్చారు. అయితే ఆస్పత్రికి తీసుకువస్తున్న సమయంలో హీర్యా నాయక్ చేతికి బేడీలు ఉన్నాయి. బేడీలతోనే హీర్యానాయక్‌ను పోలీసులు సంగారెడ్డి ఆస్పత్రికి తీసుకొచ్చారు. అంతేకాకుండా బేడీలతో రైతుకు చికిత్స అందజేశారు. ఇప్పుడు ఇది రచ్చకు దారి తీసింది. రైతును బేడీలతో ఎలా తీసుకువస్తారంటూ పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ బేడీల అంశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి చేరడంతో సీఎం సీరియస్ అయ్యారు. వెంటనే విచారణ జరిపి నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

### హీర్యా నాయక్ ఆరోగ్య పరిస్థితిపై

హీర్యా నాయక్ ఆరోగ్య పరిస్థితిపై సంగారెడ్డి జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ అనిల్ మీడియాతో మాట్లాడుతూ.. హిర్యానాయక్‌కి రాత్రి ఛాతిలో నొప్పి రావడంతో కంది జైల్ ఆస్పత్రికి తీసుకువచ్చారు రాత్రే ఈసీజీ తీశాం నార్మల్‌గా ఉందని అన్నారు. ఈరోజు ఉదయం మళ్లీ కొన్ని చెక్ అప్‌ల కోసం ఆస్పత్రికి రమ్మని చెప్పమన్నారు. ఉదయం కూడా 2డీ ఈకో, ఈసీజీతో పాటు మిగతా కొన్ని పరీక్షలు చేశామని.. అన్ని నార్మల్‌గానే ఉన్నాయన్నారు. కార్డియాక్‌వలుషేన్ కోసం గాంధీకి రెఫర్ చేశామని.. ప్రస్తుతం వీర్యనాయక్ స్టేబుల్ గానే ఉన్నారని చెప్పారు.. అయిన కూడా సేఫ్ సైడ్ కోసం, కార్డియాలజిస్ట్ ఒపీనియన్ కోసం గాంధీకి రిఫర్ చేశామని అన్నారు. ఇప్పటి వరకు తాము చేసిన ఈసీజీ,2డీ ఈకో టెస్టులో అన్ని నార్మల్ గానే ఉన్నాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ అనిల్ తెలిపారు.

## అభివృద్ధికి... శిలాతోరణం "మైనంపల్లి"



మెదక్ (ప్రజాజ్యోతి )

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ కెతిడ్రల్ చర్చి 1952 లో కరువున్న సీమలో... ఆసియా దేశంలోనే రెండవ చర్చిగా మెదక్ పట్టణంలో నిర్మాణం చేపట్టారు. డిసెంబర్ 25, 2024 నాటికి ఆ మహాదేవాలయం కు వందేళ్ళు పూర్తి కానున్నాయి... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భావం అయినప్పటి నుండి.... తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత కూడా మెదక్ మహాదేవాలయానికి నిధులు వచ్చిన దాఖలాలు లేవు.... కాని గత సంవత్సర కాలంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో చరిత్రలో మొట్టమొదటి సారిగా కాంగ్రెస్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి వందేళ్ళ మహాదేవాలయ సన్నిధికి 29 కోట్ల 18 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేసి ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయడం గొప్ప పరిణామం అని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. గురువారం చిన్నశంకరంపేట, రామాయంపేట, హావేళిఘణాపురం మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలపై పర్యటించిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఒక ప్రకటనలో పేర్కోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శత వసంతాలు పూర్తి చేసుకుంటున్న మెదక్ మహాదేవాలయం అభివృద్ధి కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 29.18 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి. నెం. 320 ప్రకారం జారీ చేసినట్లు పేర్కోన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంఛిన మెదక్ కెతిడ్రల్ చర్చిలో వివిధ అభివృద్ధి పనులకు నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ విజ్ఞప్తి చేయడంతో స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 29 కోట్ల 18 లక్షల 50 వేల రూపాయలు స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ నుండి విడుదల చేస్తున్నట్లు ఆయన పేర్కోన్నారు. కాగా యాత్రికుల సౌకర్యార్థం 24 కోట్ల 50 లక్షల రూపాయలతో వసతి గృహాల నిర్మాణం, మంచినీటి సరఫరా కోరం 1 కోటి 50 లక్షల రూపాయలు, చర్చి ఆవరణలో ఏసుక్రీస్తు విగ్రహ ఏర్పాటుకు 45 లక్షల రూపాయలు, చర్చి ప్రాంగణంలో సెంట్రల్ లైటింగ్ కు 18 లక్షల 50 వేల రూపాయలు, చర్చి పరిసరాల్లో సిసి రోడ్లకు 2 కోట్ల 55 లక్షల రూపాయలు విడుదల అయినట్లు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ పేర్కోన్నారు. ఏడుపాయల వనదుర్గమ్మ... పోచారం అభయారణ్యం అభివృద్ధిలపై ప్రత్యేక ఫోకస్.తెలంగాణ రాష్ట్రమే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రాల నుండి తల్లిలాగా పోల్చుకునే ఏడుపాయల వనదుర్గమ్మ దేవాలయం తో పాటు ప్రకృతి రమణీయతను చాటే పోచారం అభయారణ్యాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. వందేళ్ళ మహాదేవాలయానికి ఏ ప్రభుత్వం చేయని విధంగా సంవత్సర కాలం పూర్తి అయిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి అభివృద్ధి పై చిత్తశుద్ధిని చాటుకుందని, అదే విధంగా ప్రత్యేక నిధులతో ఏడుపాయల దేవస్థానం మరియు పోచారం అభయారణ్యాలను అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు.మెదక్ వందేళ్ళ మహాదేవాలయానికి అభివృద్ధి కొరకు 29 కోట్ల 18 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పర్యాటక శాఖ మాత్యులు జూపల్లి క్రిష్ణారావు, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రివర్యులు కొండా సురేఖ, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పిల్లల పై వేధింపులను అరికడదాం

**- ఏరియా కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్.**



నాగర్ కర్నూల్ డిసెంబర్ 12( ప్రజా జ్యోతి ప్రతినిధి)

పిల్లల పై వేధింపులను అరికడదామని కోనేరు సంస్థ ఏరియా కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్. అన్నారు. గురువారం నాగర్ కర్నూలు జిల్లా తెల్కపల్లి మండల పరిధిలోని ఆలేరు. పెద్దూర్ గ్రామాలలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యం తో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులు కపడుదం. పిల్లల అక్రమ రవాణా.బాల్య వివాహాలు నిర్మూలిదామని అనే అంశంపై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల పై వేధింపులు జరుగుతే 7 సం,, జైలు శిక్ష పడుతుంది అని అన్నారు. బాల్య వివాహాలు లేని గ్రామంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ కోరారు. ఎక్కడైనా పిల్లల అక్రమ రవాణా కు గురి అయిన. వెంటనే టోల్ ఫ్రీ 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కూ తెలియ జేయాలని తెలిపారు. ఈ కార్యక్రమము లో కోనేరు సంస్థ కమునిటీ మొబిలైజర్ రజిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజీయే రాజమార్గం

**- కక్షిదారులు రాజీ చేయదగ్గ కేసులలో రాజీ కుదుర్చుకోవచ్చు**

**- న్యాయమూర్తి ఆర్.సిరి సౌజన్య**




నర్సాపూర్(ప్రజాజ్యోతి)

రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు గురువారం నర్సాపూర్ కోర్టు ఆవరణలో జాతీయలోక్ అదాలత్ నిర్వహించ బడిందని జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సిరి సౌజన్య అన్నారు.ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు,భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు,ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు ఇతర కేసులు రాజకీయ దగ్గర కేసులతో ఇరు వర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్నచిన్న తగాదాలతో కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరిగి తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టుల్లో తమపై ఉన్నటువంటి కేసులను రాజీ చేసుకొని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలని అన్నారు. లోక్ అదాలత్ సమావేశంలో పోలీస్, ఎక్సైజ్ అధికారులు, కోర్టు కానిస్టేబుల్స్, లీగల్ సర్వీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

నాగర్ కర్నూల్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి ప్రతినిధి



గురువారం నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలంలోని దేవుని తిరుమలాపురం గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు.రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండాచూడాలన్నారు.కొనుగోలు కేంద్రంలో ఉన్నటువంటి వరి ధాన్యాన్ని తేమశాతాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వం సన్న రకం వడ్లకు క్వింటాల్కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నందున రైతులు ఎవరు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవద్దని, సూచించారు. తేమ శాతం సరిగ్గా ఉన్నా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, అధికారులను ఆదేశించారు. సమయానికి లారీలు వస్తున్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు .దొడ్డ రకం వరి ధాన్యం సంచులపై , దొడ్డ రకం ధాన్యం గుర్తు,సెంటర్ నెంబర్ మార్కింగ్ వేయాలని, తద్వారా మిల్లు యజమానులకు ఎలాంటి సమస్య లేకుండా ఉంటుందని వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట పెద్దకొత్తపల్లి తహసిల్దార్ జె కె మోహన్, డిప్యూటీ తహసిల్దార్ రమేష్, అధికారులు రైతులు తదితరులు ఉన్నారు.

# సిద్దిపేటలో జరిగే ప్రజామహ సభలో గద్దర్ పుస్తకాల అవిష్కరణ

**- డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**

రాయపోల్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి



ఈ నెల 15 న సిద్దిపేట విపంచి కళా నిలయం లో గద్దర్ ఫౌండేషన్ అధ్వర్యంలో జరిగే ప్రజా మహసభలో ప్రజా యుద్ధ నౌక గద్దరన్న రచించిన నాలుగు పుస్తకాలను అవిష్కరించనున్నట్లు దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తెలిపారు. గురువారం సిద్దిపేటలో జరిగే గద్దర్ ప్రజామహసభ కరపత్రాలను రాయపోల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద, రాయపోల్ మండలం పెద్ద ఆరేపల్లి గ్రామాల్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ ఈ నెల 15 న ఆదివారంనా ఉదయం పది గంటలకు సిద్దిపేట బైపాస్ రొడ్డులోని విపంచి కళా నిలలయం లో జరిగే ప్రజా మహసభ కు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ మహ సభ కు ముఖ్య అతిథి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరిష్ రావు, ప్రెస్ అకాడమి మాజీ చైర్మన్ అల్లం నారాయణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి,కవి,గాయకులు ,ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే,తెలంగాణ సాంస్కృతిక సారధి మాజీ చైర్మన్ రసమయి బాలకిషన్,గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి,గద్దర్ కుమారుడు జి.వి.సూర్యకిరణ్ ,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గోంటారని తెలిపారు. ఈ మహ సభ లో గద్దర్ రాసిన పుస్తకాలైన పాటల జీవకణం,తరగని గని,లష్కర్, అండర్ గ్రౌండ్ పుస్తకాలను అవిష్కరించనున్నామన్నారు.ఈ మహసభ ను ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు,ప్రజా సంఘాలు దళిత,బహుజన సంఘాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టరాజు, విలేకరులు, కనుకస్వామి, శ్రీనివాస్, మాల మహానాడు నాయకులు బాలరాజు, లింగం దయ్యాల నరేష్ ,కరుణాకర్ ,పంబాల యాదగిరి, పంబాల భాను తదితరులు పాల్గొన్నారు

# పక్షవాతం, క్యాన్సర్, అనాథలకు పింఛన్ అందించాలి

**- మట్టి మనిషి పౌండేషన్ చైర్మన్ పరశురామ్**

జగదేవపూర్:డిసెంబర్12(ప్రజాజ్యోతి)



రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా అనాథ పిల్లలకు, క్యాన్సర్, పక్షవాతం బాధితులకు పింఛన్ అందించి అండగా నిలువాలని మట్టి మనిషి ఫౌండేషన్ చైర్మన్ పరశురామ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే తల్లిదండ్రులకు కోల్పోయి ఎంతో మంది అనాథలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి నిభందనలు లేకుండా అనాథ పిల్లలకు ప్రతి నెల పింఛన్ తో పాటు, మెరుగైన విద్య, వైద్యం అందించాలని కోరారు. అలాగే చిన్న వయసులోనే ఎంతోమంది పక్షవాతం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్షవాతం రావడం వల్ల ఆ కుటుంబాల పోషణ బాధ్యతలు భారంగా మారుతున్నాయని వివరించారు. ఆడ మగ తేడా లేకుండా పక్షవాతం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆర్థిక పరంగా అప్పుల బాధలకు గురై ఆ కుటుంబాలు విధిన పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. సదరు శిబిరంలో వైద్య పరీక్షల శాతానికి సంబంధం లేకుండా పక్షవాతం బారిన పడిన ప్రతి ఒకరికి ప్రభుత్వం పింఛన్ అందించి ఆదుకోవాలన్నారు. అలాగే ఆహారం అలవాట్లు, మానవ జీవన విధానాల వల్ల వయసుతో నిమిత్తం లేకుండా పిల్లల నుండి పెద్దల వరకు క్యాన్సర్ బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో క్యాన్సర్ బారిన పడిన కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని వివరించారు. క్యాన్సర్ బాధితులకు భరోసాగా ప్రభుత్వం పింఛన్ అందించి అండగా నిలువాలని కోరారు. ఇతర వ్యాధి గ్రస్తులకు పింఛన్ ఇచ్చినట్లే వీరికి ఇవ్వాలని కోరారు.

# సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలు

- మానసికంగా ఉత్సాహంగా ఉండాలంటే క్రీడలలో భాగస్వామ్యం కావాలి
- రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది
- మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్
- మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి



రాయపోల్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):

రాయపోల్ మండల కేంద్రంలోని మండల స్థాయి సీఎం కప్పు క్రీడోత్సవాలను గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో క్రీడోత్సవాలను రాయపోల్ మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్, ఎంపీడీవో పోతరాజు బాలయ్య ,ఎంఈఓ సత్యనారాయణరెడ్డి క్రీడోత్సవాలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు మానసికంగా ఉత్సాహంగా ఉండాలంటే విద్యార్థులు క్రీడలలో భాగస్వామ్యం కావాలని వారు అన్నారు. సిఎం కప్ పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులు కబడ్డీ వాలీబాల్ కోకో క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. గెలుపును నిలుపుకోవాలి ఓడిపోయినా వారు గెలవడానికి ప్రయత్నం చేయాలన్నారు. కబడ్డీ, వాలీబాల్ లో గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. మనం శ్రమపడాలి చదువుతో పాటు మానసిక దృఢత్వాన్ని సాధించాలంటే మీకు ఇష్టమైన క్రీడల్లో పాల్గొనాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్ పరమేష్ నాగరాజు మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పిఈటి లు అనీఫ్ ,పావని ,రవి ,లతీఫ్ క్రీడాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## దత్త జయంతికి ఏర్పాట్లు పూర్తి నేటి నుంచి దత్త యజ్ఞం 15న దత్తాత్రేయ జయంతి

జహీరాబాద్, డిసెంబర్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )

శ్రీ పదం శుభదా కారం బర్దిపూర నివాసినం కల్పవృక్ష సమం శాంతం గురుం దత్తగిరిం భజే.. “దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా” శ్రీ దత్తాత్రేయాయ నమః దత్తాత్రేయాయ విద్మహే అత్రి పుత్రాయ ధీమహి తన్నో దత్తఃప్రచోదయాత్ శ్రీ గోమాత్రే నమః అంటు హరహర ధ్వనులతో బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం మారుమోగుతోంది. సంగారెడ్డి జిల్లాలోతెలంగాణ రాష్ట్రంలోని దత్త క్షేత్రాల్లో ప్రసిద్ధి చెంది ప్రకృతి రమణీయత మధ్య వెలసిన బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో మార్గశిర పౌర్ణమి 15న దత్త జయంతి వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరం గా కొనసాగుతున్నాయి. దత్త జయంతి సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి శ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ పర్యవేక్షణలో 13, 14, 15 తేదీలో 21 యజ్ఞ గుండములతో శ్రీ దత్త యజ్ఞాలు, లోక కళ్యాణార్థం శ్రీ చండీ హోమం మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు అవధూత గిరి మహారాజ్ పేర్కొన్నారు. యజ్ఞాల కోసం ప్రత్యేక యాగశాల ఏర్పాట్లను పూర్తి చేశారు. జిల్లా నలుమూల నుండే కాకుండా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, భక్తుల తరలిరానున్నారు. భక్తుల సౌకర్యార్థం పచ్చటి పందిళ్లు, తాగునీరు, భోజన వసతి, భక్తులకు దర్శనం కోసం క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు, దత్తాత్రేయ మందిరం, జ్యోతిర్లింగాల మండపం, ఆత్రేయ మహా రుషి, అనసూయ, గోమందిరం, రేణుకా మాత మందిరం లకు రంగురంగుల విద్యుత్



దీపాలతో సుందరంగా అలంకరణ చేశారు.ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగ కుండా ఝరాసంగం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

శ్రీ దత్త క్షేత్రానికి చేరుకోవాలి ఇలా...

ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ ఆశ్రమానికి ఈ విధంగా చేరుకోవచ్చు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైపు నుండి వచ్చే వారు అదేవిధంగా కర్ణాటక మహారాష్ట్ర నుండి వచ్చే వారు జహీరాబాద్ చేరు కోవాలి. అక్కడి నుండి మామనూర్ మీదుగా ఆటోలు, బస్సులు, బర్దిపూర్ ఆశ్రమానికి చేరుకోవచ్చు... పదుల సంఖ్యలో ఆర్టీసీ బస్సులు కర్ణాటక,మహారాష్ట్ర,బస్సులుజహీరాబాద్కు రాకపోకలు సాగుతున్నాయి.

# ఆటల్లో గెలుపోటములు సహజం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 12

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి అన్నారు గురువారం కౌడిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడల ముగింపు సభకు హాజరై ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి క్రీడలకు దూరమై విద్యార్థినీ విద్యార్థులు ఫోన్లు వాడుతూ ఆన్లైన్ గేములకు అలవాటై చిన్న చిన్న వాటికి పెద్ద పెద్ద నిర్ణయాలు తీసుకుంటూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. క్రీడలపై దృష్టి సారిస్తే మంచి ఆరోగ్యంతో పాటు మెదడు షార్ప్ గా పని చేస్తుందన్నారు. గతంలో కంటే ఈసారి క్రీడల్లో తక్కువ మంది పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కీలకమన్నారు. ఆటలతో పిల్లలకు మంచి ఆరోగ్యం తో పాటు కొత్త ఎంజైమ్స్ ఉత్పత్తి అవుతాయి అన్నారు. అలాగే జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ ఈనాటి ఓటమి రేపటికి నాంది అని ఓటమి చెందిన విద్యార్థిని విద్యార్థులు వెనకడుగు వేయకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లినప్పుడే ఉన్నత శిఖరాలను చేరుతారని తెలిపారు. క్రీడలు ఆడడం వల్ల ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారని గుర్తు చేశారు.గ్రామీణ క్రీడలు మరిచి ఫోన్లో గేమ్స్ ఆడటం వల్ల భవిష్యత్తులో విద్యార్థులు చదువుకు



దూరమవుతున్నారని దీనికి తోడు చిన్నవాటికి పెద్ద పెద్ద నిర్ణయాలు తీసుకుంటూ సెల్ ఫోన్ కు బానిసై తల్లిదండ్రులకు శోకాన్ని నింపుతున్నారని తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ సాయిబాబా, ఎంపీడీవో శ్రీనివాస్, మండల విద్యాధికారి బాలరాజ్, తాసిల్దార్ ఆంజనేయులు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, నాయకులు సాలె నవీన్, దుర్గారెడ్డి, రామా గౌడ్, శ్యాంసుందర్, ప్రవీణ్ కుమార్, పిఈటిలు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## పాత నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్సై వెంకట్ రెడ్డి

- కొత్త చట్టాలపై నేరస్థులకు అవగాహన
- నేరస్థులుగా ముద్రపడితే జీవితాంతం అనుభవించాల్సిందే




సిర్గాపూర్ డిసెంబర్ 12(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి గురువారం దొంగతనం కేసులో శిక్ష పడి బెయిల్ మీద బయటకు వచ్చినటువంటి పాత నేరస్థులు జాదవ్ భైరాం, బలరాం, పుండ్లిక్, రాథోడ్ నగేష్ అయినటువంటి వీరు వాసర్ బిబ్యానాయక్ తండాకు చెందిన వారు. వీరొక్కర్కొరిపై 35 కేసులు ఉన్నాయి. వీరందరికి ఎస్సై వెంకట్ రెడ్డి సిర్గాపూర్ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. పాత నేరస్థులతో ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...ఇకపై నుండి మంచిగా ఉండాలని, ఎలాంటి నేరాలకు పాల్పడొద్దని, మళ్ళీ ఏదైనా నేరం చేస్తే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చెయ్యడం జరుగుతుందని, కొత్త చట్టాలు కఠినంగా ఉన్నాయని, నేరాలు చేసి మళ్ళీ జైలుకు వెళ్ళడం ద్వారా మీ కుటుంబం, పిల్లలు విడిన పడ్తారని, మీ పిల్లల భవిష్యత్తు నాశనం చేసిన వారావుతారని, సమాజంలో దొంగగా, నేరస్థులుగా ముద్రపడితే ఇక జీవితాంతం నేరస్థులుగు ముద్ర పడిపోతుందని, దగ్గర సంబంధాలు తెగిపోతాయని, అందుకని సమాజంలో మంచి పేరు ప్రతిష్ఠ తెచ్చుకోవాలన్నారు. నేర చరిత్రను వదిలేసి మంచిగా బ్రతకాలన్నారు.

## మాడల్ స్కూల్ లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు




జహీరాబాద్, డిసెంబర్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను బుధవారం నాడు ఝరాసంగం మండల కేంద్రంలో ఉన్న మాడల్ స్కూల్ ఆవరణలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డి డబ్ల్యూ ఓ లలిత కుమారి మాట్లాడుతూ దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సకాల గురించి విద్యార్థులకు వివరించారు. పిల్లల తల్లిదండ్రులు దివ్యాంగుల పట్ల ప్రేమతో ఉండాలని వారికి పాఠశాల లకు పంపించాలని ఆమె అన్నారు. దివ్యాంగుల పట్ల ఏమాత్రం ఎవరు చిన్న చూపు చూడవద్దన్నారు. ఈ సందర్భంగా ఆట పోటీలు నిర్వహించి వారికి బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్, తేనవతి ఎంపిడిఓ సుధాకర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం ఎంఐఎం అధ్యక్షులు షేక్ రబ్బానీ, టివివి జిల్లా అధ్యక్షులు రాయి కోటి నర్సిములు మాడల్ స్కూల్ పిడి శారు బై, కాంగ్రెస్ నాయకులు వేణు గోపాల్ రెడ్డి, రాజేందర్ సింగ్ డాక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సరస్వతి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సేఫ్ సెక్యూరిటీ కోసమే సిసి కెమెరాలు

-సాంకేతిక పరిజ్ఞానం నేటి తరానికి ఎంతో ఉపయోగం
-సిసి కెమెరాలను ప్రారంభించిన తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి



**తాండూరు డిసెంబర్ 12 ప్రజా జ్యోతి :**
తాండూర్ మండలం కరన్ కోట్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరా సముదాయాన్ని తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి, మాజీ డి.ఎస్.పి సదా నిరంజన్, ఐసిఎల్ కంపెనీ నిర్వాహకుడు శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌతాపూర్ గ్రామ శివారులోని కరన్ కోట్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ప్రధాన రోడ్డు మార్గాలు ఉండగా అందులో చించోళ్లి రోడ్డు మార్గం కాగా కరన్ కోట్ రోడ్డు మార్గం ఉందని చెప్పారు. ప్రస్తుతం చించోళ్లి రోడ్డు మార్గాన్ని ఒక యూనిట్గా తీసుకొని ఐసిఎల్ కంపెనీ నిర్వాహకుడు శ్రీనివాస్ సహకారంతో 40 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ముఖ్యంగా గౌతాపూర్, అల్లాపూర్,రాంపూర్, సిరిగిరిపేట, జిన్గుర్తి,ఐనెల్లి కోటబాస్పల్లి, మల్కాపూర్, కొత్లాపూర్ గ్రామాల ప్రధాన కూడళ్ళ వద్ద సీసీ కెమెరాలను అమర్చామని పేర్కొన్నారు. ఇట్టి కెమెరాల ఏర్పాటుతో సేఫ్ సెక్యూరిటీగా భావి స్తున్నామన్నారు. అంతేకాకుండా ప్రజలకు ఇబ్బందిగాలు కలిగించే ఎలాంటి ఆ వచ్చినీయ ఘటనల పైన విచారణ చేపట్టేందుకు సీసీ కెమెరాల నిఘా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఒక పట్టుదలతో సాధించిన కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డిని అభినందించారు. సిసి కెమెరాల ఏర్పాటు కోసం గౌతపూర్ ఎంపిటిసి నరేందర్ రెడ్డి రూ 50వేల రూపాయలు విరాళం ఇస్తానని ప్రకటించారు. అదేవిధంగా మల్కాపూర్ గ్రామానికి చెందిన ఆర్పీ గౌడ్ తనవంతుగా సిసి కెమెరాల ఏర్పాటు కోసం రూ 25 వేల విరాళం అందిస్తానని చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేసిన ఎస్సై విఠల్ రెడ్డిని వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ స్థల విరాళ దాత పటేల్ రామ్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులను పరీక్షలకు సమాయత్తం చేసి జిల్లా రిజల్ట్స్ ను పెంచాలి

- జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య



**వనపర్తి టౌన్, డిసెంబరు 12 (ప్రజా జ్యోతి):**
విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్నందున త్వరితగతిన సిలబస్ పూర్తి చేసి స్టడీ హావర్స్ కండక్ట్ చేసి వారిని పరీక్షలకు సమాయత్తం చేసి జిల్లా రిజల్ట్స్ ను పెంచాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య అన్నారు. గురువారం వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లకు ఒకరోజు రివ్యూ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య తెలిపారు. రోజుకు మూడు సబ్జెక్ట్స్ చొప్పున నాలుగు రోజులు రివ్యూ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ గ్రూప్ నుండి రోజుకు ఒక్కరు చొప్పున హాజరౌతున్నట్లు డీఐఈఓ తెలిపారు. ఈ మీటింగ్ లో త్వరితగతిన సిలబస్ పూర్తిచేయడం, స్టడీ హావర్స్ కండక్ట్ చేయడం, పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను సమాయత్తం చేసి జిల్లా రిజల్ట్స్ ను పెంచాలని సూచించారు. జిల్లాలోని ఒకే సబ్జెక్ట్ కు సంబంధించిన లెక్చరర్స్ అందరూ ఒకే దగ్గర చేరి ముఖ్యమైన ప్రశ్నల పైన ప్రశ్నల బ్యాంక్ ను తయారుచేసి విద్యార్థులకు ఇవ్వాలని అన్నారు. మూడవ రోజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ రెడ్డి, ఖిలాఘణపూర్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

- బేసిక్ పే అమలు చేసి...ఉద్యోగ భద్రత కల్పించాలి
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి టౌన్, డిసెంబరు 12 (ప్రజా జ్యోతి):**
ఇరవై ఏళ్లుగా పాఠశాల విద్య అభివృద్ధి కోసం పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, బేసిక్ పే అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. సమగ్ర శిక్షలో దాదాపు 19,600 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని, కూడా ఏండ్ల తరబడిగా వారు చాలీ చాలని వేతనంతో జీవితాలు నెట్టుకొస్తున్నారని, వారిని క్రమబద్ధీకరించాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ వారు పట్టించుకోలేదని, ప్రజాపాలనలో నైనా వారికి న్యాయం చేయాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఈ సమగ్ర శిక్ష కార్యక్రమం ప్రారంభమైందని, ఇపుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పే స్కేల్ ఇస్తున్నారని, ఇక్కడ కూడా అమలు చేయాలని కోరారు. తమ విధులనే కాకుండా ప్రభుత్వం అప్పగిస్తున్న ప్రతి పనినీ సమర్థంగా నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే విధులు నిర్వహిస్తున్నా కూడా వారికి పనికి తగిన వేతనం అందడం లేదన్నారు. ప్రతి ఉద్యోగికి 10 లక్షల రూపాయల జీవిత బీమాతో పాటు ఆరోగ్య బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలని, ఎస్ఎస్ఏ ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్న వారికి, చేసిన వారికి బెనిఫిట్స్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజ్ కల్పించి,12 నెలల వేతనం ఇవ్వాలన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ముఖ్యమంత్రి తో మాట్లాడి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు భీమన్న నాయుడు, మహేందర్ నాయుడు, శివ శంకర్, గౌతమ్ శంకర్ గౌడ్, సమగ్ర శిక్ష ఉద్యోగులు వహీద్, లోహిత, శ్రీలత, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు

- మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్



**చౌడాపూర్ మండల్ ( ప్రజా జ్యోతి ) డిసెంబర్ 12 :**
వికారాబాద్ జిల్లా జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మ్యానిఫెస్ట్ లో ప్రకటించిన 6 గ్యారంటీలలో భాగమైన ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇవ్వాలని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం చౌడాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పంచాయతీ కార్యదర్శి రేణుక ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామంలో అర్హులైన నిరుపేదలను గుర్తించడానికి సర్వే నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హన్మంతు,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్,గ్రామ కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రెడ్డి,మల్లయ్య,కృష్ణయ్య,వెంకట్రాములు,గ్రామస్తులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## చౌడాపూర్ లో నూతన హమీద్ క్లినిక్ ప్రారంభోత్సవం

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తా..డా.షేక్ హమీద్






**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 12 :**
వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ మరియు చౌడాపూర్ జంట గ్రామాలలో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించటానికై డాక్టర్ షేక్ హమీద్ నూతన హమీద్ క్లినిక్ ను మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్,మరం రాజశేఖర్,డా.షేక్ హమీద్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ తనయుడు చిలుకల శంకర్,పులి రాములు,పరిగి అశోక్,కిషన్ నాయక్,గ్రామ ప్రజలు,వైద్య సిబ్బంది,స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పిల్లల మానసిక ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, డిసెంబరు 12 (ప్రజా జ్యోతి):**
పిల్లల మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై రూపొందించిన వాల్ పోస్టర్ ను గురువారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లల మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలన్నారు. త్వరితగతిన వారి మానసిక సమస్యలను గుర్తించి నిపుణులైన మానసిక వైద్య నిపుణుల దగ్గర కౌన్సిలింగ్ ఇప్పించాలని, వారికి అనుక్షణం ధైర్యం చెబుతూ వారు మానసికంగా ఆరోగ్యంగా ఉండేటట్లు చూడాలని సూచించారు. ఈ వాల్ పోస్టర్లను అన్ని విద్యాసంస్థల దగ్గర ఏర్పాటు చేసి పిల్లలందరికీ అవగాహన కలిగించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అల్లె శ్రీనివాసులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డా.రామచంద్రరావు, డా. రాజేష్ రెడ్డి మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది. వసతి గృహాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి ప్రభుత్వ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం మెస్, కాస్మెటిక్ చార్జీలు భారీగా పెంచిన నేపథ్యంలో డిసెంబర్ 14వ తేదీన వసతి గృహాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ హాస్టల్స్, రెసిడెన్సియల్ స్కూల్స్ లో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం మెస్ చార్జీలు 40%, కాస్మెటిక్ చార్జీలు 200% భారీగా పెంచిన నేపథ్యంలో డిసెంబర్ 14వ తేదీన వసతి గృహాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఆ రోజున మండల స్థాయి అధికారులు హాస్టల్స్ లో నిర్వహించే కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని ఆదేశించారు. ముఖ్య అతిథులు వసతి గృహాల్లో సదుపాయాలు, పరిస్థితులను తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులతో మీటింగ్ పెట్టాలన్నారు. విద్యార్థుల తల్లులను కూడా కార్యక్రమానికి ఆహ్వానించాలని చెప్పారు. వారందరికీ కార్యక్రమం రోజున మంచి భోజనం ఏర్పాట్లు కూడా చేయించాలని సూచించారు. కార్యక్రమం నిర్వహణలో డీసీఓ లు కీలక పాత్ర పోషించాలన్నారు. సమావేశంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అన్ని సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, డీసీఓ లు, ప్రభుత్వ వసతి గృహాల ప్రిన్సిపల్స్, ఎమ్మార్వో లు, ఎంపిడివో లు, ఎంపీఓ లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ టోర్నమెంట్ లో జిల్లాస్థాయి ఆటల పోటీలకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, డిసెంబరు 12 (ప్రజా జ్యోతి):**
సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా డిసెంబర్ 17వ తేదీ నుంచి నిర్వహించబోయే జిల్లాస్థాయి ఆటల పోటీలకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి సీఎం కప్ ఆటల పోటీల నిర్వహణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా డిసెంబర్ 17వ తేదీ నుంచి నిర్వహించబోయే జిల్లాస్థాయి ఆటల పోటీలకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే గ్రామ, మండల స్థాయిలో ఆటల పోటీలు పూర్తయ్యాయని, అక్కడ గెలిచిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో డిసెంబర్ 17, 18, 19 తేదీల్లో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో పాల్గొననున్నట్లు చెప్పారు. క్రీడల నిర్వహణకు సంబంధించి వ్యాయామ ఉపాధ్యాయులను కేటాయించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించారు. అదేవిధంగా, క్రీడలు నిర్వహించబోయే ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో వైద్య సదుపాయాలు కూడా ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఈ క్రీడలను విజయవంతం చేయాల్సిందిగా అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న రహదారుల విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, డిసెంబరు 12 (ప్రజా జ్యోతి):**
జిల్లా కేంద్రంలో పెండింగ్ లో ఉన్న రహదారుల విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలో రహదారులు భవనాల శాఖ పరిధిలో పెండింగ్లో ఉన్న పనులను క్షేత్రస్థాయికి వెళ్లి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. స్థానిక చింతల హనుమాన్ దేవాలయం దగ్గర రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పెండింగ్ లో ఉన్న రోడ్డును వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పానగల్ రోడ్డులో కూడా పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. స్థానికంగా ఉన్న ఆర్ అండ్ బి అతిథి గృహంలో కావలసిన ఏర్పాట్లు పూర్తి చేసి సంక్రాంతి పండగలోపు వాడుకలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్ అండ్ బి అతిథి గృహం ముందు కాంపౌండ్ వాల్ తోపాటు, ముందు ఉన్న కాలువకు రిటైనింగ్ వాల్ నిర్మించి సిసి రోడ్డు కూడా వేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బీ కార్యనిర్వాహక ఇంజనీర్ దేశ్యా నాయక్, డిఈ సీతారామస్వామి, తాసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## అంగన్వాడి చిన్నారులకు ఏకరూప దుస్తుల పంపిణి

**- ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ స్వరూప**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 12 :**
వికారాబాద్ జిల్లాచౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో రెండు అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఏకరూప దుస్తువులను ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ స్వరూప, చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో దుస్తులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోఅంగన్వాడి సిబ్బంది సత్యమ్మ,పుష్పలత,చౌడాపూర్ మండల ఎస్సీ సేల్ అధ్యక్షులు పెంటల చెన్నయ్య,కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల మన్యం,మండల ఎస్టీసెల అధ్యక్షులు గోపాల్ నాయక్,నారాయణ,రాఘవేందర్,గ్రామ ప్రజలు,యువజన సంఘాల నాయకులు, కృష్ణాజి, జనార్ధన్ ,సుధాకర్, శ్రీశైలం అంగన్వాడి సిబ్బంది గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## 13వ తేదీన అనుబంధం సంఘల సమావేశంను విజయవంతం చేద్దాం

**- సామాజిక ఉద్యమకారుడు జంబయ్య**



**గద్వాల్( ప్రజాజ్యోతి) డిసెంబర్ 12:**
సామాజిక ఉద్యమకారుడు గువ్వలదిన్నె జంబయ్య మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సంఘాల అనుబంధ సమావేశం తేది:13-12-2024 సమయం: ఉదయం 12 గంటలకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి మరియు అన్ని అనుబంధ సంఘాల సంస్థ గత నిర్మాణాలను బలోపేతం చేయడానికి జాతి అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీ ఎస్.ఎం.ఎస్ పి. ఎమ్మెస్ ఎఫ్.ఎం.ఈ.ఎఫ్. వి హెచ్ పి ఎస్.ఎంజేఫ్ ఎం.ఎం.ఎస్ అనుబంధ సంఘాల సంస్థ గత నిర్మాణాలను చేపట్టడానికై నూతన కార్యచరణకు జిల్లా సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు. గోవింద్, నరేష్ పాల్గొంటారు ఇటి సమావేశానికి సంఘాల జాతీయ రాష్ట్ర మరియు జిల్లా సీనియర్ నాయకత్వం, వివిధ మండలాల నాయకత్వం గా.గ్రామాలలో ఉన్న నూతన నాయకత్వం నికి అందరు తప్పనిసరిగా పాల్గొనాలని సామాజిక ఉద్యమకారుడు గువ్వలదిన్నె జంబయ్య కోరుతున్నాడు.

## శ్రమ దోపిడి నశించాలి

– సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్



గద్వాల్( ప్రజాజ్యోతి) డిసెంబర్ 12:

గత కొన్ని రోజులుగా గద్వాల్ లో సర్వశిక్షా అభియాన్ లో ఉద్యోగుల తమ ఉద్యోగాలను రెగ్యులర్ చెయ్యాలనీ డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, కాంట్రాక్టు ఉద్యోగులు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు శ్రమ దోపిడి కి గురి అవుతున్నారని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కాంట్రాక్టు ఉద్యోగులకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు చెల్లించే వేతనాల్లో చాల వ్యత్యాసం ఉంటుంది.ఇది వారి జీవిత ప్రమాణాలపై పడుతుందని,దుర్భర పరిస్థితుల్లో జీవితాన్ని గడుపుతున్నారు అలాంటి వారికి రెగ్యులర్ చేసి వారి జీవితా బ్రతుకులో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమ్మె కాలంలోను వారికి వేతనం చెల్లించాలని. ఎంతో కష్టపడి పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు నిరాశ నిస్పృహలు కలిగి జీవిస్తున్నారని గత ప్రభుత్వాలు ప్రస్తుత ప్రభుత్వం.కాంట్రాక్ట్ ఉద్యోగులను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వాడుకొని వదిలేస్తున్నారు.ఎన్నికల్లో హామి ఇచ్చిన విదంగా వారిని రెగ్యులర్ చెయ్యాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పుట్టుకతో వచ్చే లోపాలను సకాలంలో గుర్తించాలి

–జిల్లా వైద్యాధికారి కెవి. స్వరాజ్యలక్ష్మి



నాగర్ కర్నూల్, డిసెంబర్ 11ప్రజా జ్యోతి

పుట్టుకతో వచ్చే లోపాలను వెంటనే గుర్తించి సకాలంలో అవసరమైన చికిత్స అందించడం వల్ల ఆ లోపాలను అధిగమించవచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ స్వరాజ్యలక్ష్మి అన్నారు. గురువారం రాష్ట్రీయ బాల స్వస్వ వైద్యాధికారులకు మరియు సిబ్బందికి ఈ కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు పరీక్షించిన తర్వాత గుర్తించిన అనారోగ్య సమస్యల నుంచి బయట పడేంతవరకు వారిని ఫాలో అప్ చేయాలని సూచించారు. అనీమియా ముక్త్ తెలంగాణ కార్యక్రమంలో విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు తప్పనిసరిగా చేసి రక్తహీనత తో బాధపడే విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన చికిత్స చేసి ఐరన్ ఫోలిక్ మాత్రలు ఇవ్వడం ముఖ్యంగా పోషకాహారం గురించి కౌన్సిలింగ్ చేయాలన్నారు. ఆశ్రమ పాఠశాలలలోని విద్యార్థినీ విద్యార్థులకు సికేల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట దాస్, మొబైల్ వైద్యాధికారులు విజయ, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ర్యాగింగ్ లాంటి కార్యకలాపాల్లో జోక్యం చేసుకోవద్దు

– ర్యాగింగ్ అనేది తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వనపర్తి, డిసెంబరు 12 (ప్రజాజ్యోతి):

ర్యాగింగ్ అనేది తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని, విద్యార్థులు ఎవరు అటువంటి కార్యకలాపాల్లో జోక్యం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నిర్వహించిన జిల్లా యాంటీ ర్యాగింగ్ కమిటీ అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ర్యాగింగ్ అనేది విద్యార్థుల జీవితాల్లో తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని చెప్పారు. కాబట్టి ఎవరు ర్యాగింగ్ జోలికి పోకూడదని అన్నారు. మానసికంగానూ, శారీరకంగానూ జూనియర్లను గాని తోటి వారిని గాని వేధించడం రాగింగ్ కిందకి వస్తుందని, అటువంటి చర్యలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని సూచించారు. వైద్యవృత్తికి మంచి గౌరవం ఉంటుందని ఎవరు ర్యాగింగ్ వంటి వాటి జోలికి పోకుండా భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలన్నారు. ప్రభుత్వం వైద్య విద్యార్థుల కోసం ఎంతో వెచ్చి స్తుందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ర్యాగింగ్ అనేది భవిష్యత్తును నాశనం చేస్తుందని, అందులో ఎవరు తలదూ ర్చావొద్దని చెప్పారు. కళాశాలలో ఎవరైనా విద్యార్థులు ర్యాగింగ్ కు గురైనట్ల యితే వెంటనే యాంటీ ర్యాగింగ్ కమిటీలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా విద్యార్థులు తాము డిప్రెషన్ కు గురైనట్లు భావిస్తే 14416 టెలిమానస్ హెల్ప్ లైన్ నెంబర్ ను సంప్రదించాలన్నారు. ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ.. ర్యాగింగ్ వంటి చర్యలకు పాల్పడితే భారతీయ న్యాయ సంహిత చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. కాబట్టి ఎవరు ర్యాగింగ్ వంటి వాటిల్లో తలదూర్చవద్దని చెప్పారు. మంచి వారితోనే స్నేహం చేయాలని, చెడు ఉద్దేశాలు ఉన్నవారితో స్నేహం చేయవద్దని చెప్పారు. వైద్యవృత్తికి సమాజంలో ఎంతో గౌరవం ఉంటుందని, ప్రతి బాగా చదివి సొసైటీ కి మేలు చేయాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాల్లో ఎవరు జోక్యం చేసుకోవద్దని సూచించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ మెడికల్ కళాశాల వనపర్తి లో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆక్టివ్ గా ఉందని, ఎవరైనా విద్యార్థులు ర్యాగింగ్ కు గురైతే కమిటీలో ఫిర్యాదు చేయడం ద్వారా ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అదేవిధంగా ప్రిన్సిపల్ పేషి లోను కంప్లైంట్ బాక్స్ ఉంచినట్లు చెప్పారు. అందరి వద్ద ప్రిన్సిపల్ మొబైల్ నెంబర్, మెయిల్ ఐడి ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు మెడికల్ కాలేజీ ఆవరణలో ఉన్న మహిళా శక్తి క్యాంటీన్ సందర్శించారు. మహిళా శక్తి ద్వారా స్వయం ఉపాధి పొందుతున్న మహిళను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సునందిని, తాసిల్దార్ రమేష్ రెడ్డి, వైద్య సిబ్బంది, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతుకు జైలులో గుండె పోటు వచ్చిన కూడా వదలని కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వం

– పాత్లావత్ గట్ట్యా నాయక్ బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, ఎల్ హెచ్ పి. ఎస్ అధ్యక్షులు




పరిగి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):

తన భూమి కోసం పోరాడిన కొడంగల్ లగచర్ల ఫార్మా రైతు వీర్య నాయక్ కు సంగారెడ్డి జైల్లో గుండె పోటు వచ్చిన కూడా ఒక ఉగ్రవాది లాగా పోలీస్ వాహనం లో బేడిలతో హాస్పిటల్ కు తీసుకోవెళ్లడం చాలా దురదుష్టకరం అని ఈ సంఘటనను బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, ఎల్ హెచ్ పి. ఎస్ అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ తీవ్రంగా ఖండించారు. రాష్టంలో అంబులెన్సులు లేవా పోలీస్ వాహనం లో మార్గమధ్యం లో వీర్య నాయక్ రైతుకు ఏమైనా జరిగి ఉంటే వారి కుటుంబ పరిస్థితి ఏమైపోయేది రైతులు ఎమైనా బంది పోటులా? భూములు ఇవ్వనందుకు అక్రమంగా కేసులు పెట్టి జైలు లో బందీలుగా చేసినారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల చేతిలో మీ పతనం తప్పదని, తక్షణమే ఫార్మా రైతులను కేసులు ఎత్తి వేసి వారిని విడుదల చెయ్యాలని లేని యెడల బహుజన్ ముక్తి పార్టీ లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్టం లో అన్ని పార్టీలను సామాజిక ప్రజా సంఘాల ను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలి అని పాత్లావత్ గట్ట్యా నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి బీఎంపీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీ గోవింద్ నాయక్, బీఎంపీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, బీఎంపీ దోమ మండల అధ్యక్షులు కేతావత్ రవీందర్ నాయక్, యం బాబ్య నాయక్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో మెడికల్ క్యాంపు

-విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశాలు

-వివరాలను వెల్లడించిన వైద్య సిబ్బంది



తాండూర్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి :

తాండూర్ మండలం జిన్గుర్తి గ్రామ శివారు లోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో అల్లాపూర్ పల్లె దవాఖాన ఇంచార్జి వైద్యురాలు కల్పన ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా వైద్య శిబిరం నిర్వహించామని చెప్పారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తో పాటు వైద్య విధాన పరిషత్ అధికారుల ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించేందుకు గాను వైద్య శిబిరం ఏర్పాటు చేశామని చెప్పారు. వసతి గృహంలోని పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు మౌలిక వసతులతో పాటు మంచినీటి సౌకర్యం వంటి వాటిపై అక్కడి సిబ్బందికి సూచనలు చేశామని చెప్పారు. వైద్య శిబిరంలో ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్య విషయాలతో పాటు అక్కడి పరిసరాలు వంటగది వంటి వాటిని పరిశీలించామన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అనారోగ్య సమస్యలతో బాధ పడేవారు ఇట్టి వైద్య శిబిరంలో సంప్రదించాలని కోరామన్నారు. వైద్య శిబిరానికి స్థానిక ఏఎన్ఎం కరుణ తో పాటు జిన్గుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య సిబ్బంది, స్థానిక అధ్యాపకులు, పాల్గొన్నారు.

# గ్రామాల్లో పలుఅభివృద్ధి సేవ కార్యక్రమాలు

**- పాల్గొన్న మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా:ఏ.చంద్రశేఖర్**

**జహీరాబాద్, డిసెంబర్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )**

కోహిర్ మండల పరిధిలోని పిచారగడి తండా, మాచిరెడ్డి పల్లి, సజ్జాపూర్, గ్రామాల్లో ప్రముఖ పారిశ్రామిక వేత్త కె.ప్రసాద్ రెడ్డి నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో భాగంగా 80 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేశారు. కోత్తూర్ (కే) గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ శేఖర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావించి ప్రజల అభివృద్ధి కొరకు పాటుపడుతూ ప్రజలకు సేవలు అందించడం పట్ల కే ప్రసాద్ రెడ్డి ని మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ అభినందించి సన్మానించారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి సంవత్సర కాలం పుర్తి అయిన పరిపాలన సందర్భంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ చేరుతున్నా యని, రాబోవు రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు అని అన్నారు. అధికారాన్ని కట్టబెట్టిన ప్రజల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ



టీఎస్ ఐడీసీ చైర్మన్ తన్వీర్, డిసిసి వాయిస్ ప్రెసిడెంట్ ముల్తాని ఉగ్గేల్లి రాములు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హర్షద్, మాజీ వైస్ ఎంపీపీ షకీర్ అలీ, మాజీ ఎంపీపీ షౌకత్, కోహిర్ పట్టణ అధ్యక్షులు షంషేర్ అలీ, మొయిజుద్దీన్ మాజీ ఎంపీటీసీలు దుర్గ ప్రసాద్, జ్ఞాన రత్నం, అన్నన్ జావీద్, వీరారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ముజమిల్, ఫయాజ్, కాంగ్రెస్ నాయకులు మురజల్, వినోద్, అడవి రెడ్డి, జగదీష్ స్వామి, సురేష్, సుధాకర్, నయిమ్, గౌస్ ఉద్దీన్, ఇనాయత్ పైల్వాన్ ఇక్బాల్, నర్సింలు, ప్రభు, దేవప్ప, రియాజ్, అంజయ్య, నర్సింహులు, రవి, అనిల్, మంగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై ఆశావాహులు...

**- కాంగ్రెస్ గెలిచి సంవత్సరం పూర్తవుతున్న స్థానిక సంస్థ ఎన్నికలు ఏర్పాటు చేయకపోవడం ఆశావాహులకు నిరాశే**

**- గ్రామానికి ప్రథమ పౌరుడు అంటే సర్పంచ్ లేక గ్రామాలు అభివృద్ధి కుంటుపడుతున్నాయి**

**- ఇప్పుడు గెలిచిన ప్రథమ పౌరుడు గ్రామాల్లో ఉండకుండా వలస కూలీలుగా హైదరాబాదుకు వెళ్తున్నారు**

**మనోహరాబాద్, డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి )**

కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి సంవత్సరం పూర్తవుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఏర్పాటు చేయకపోవడంతో గ్రామానికి ప్రథమ పౌరుడైన సర్పంచులు కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడుతున్నారు. ప్రథమ పౌరుడైన గ్రామ సర్పంచ్ గా ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత లేకుండా పోయిందని స్పెషల్ అధికారులు నిమ్మిత మాత్రమే ఉన్నారని పలు గ్రామాల మాజీ తాజా సర్పంచులు ప్రభుత్వంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలన చేసి ప్రథమ పౌరులైన అటువంటి సర్పంచులకు వేలాది రూపాయలు బిల్లులు చెల్లించక అప్పుల ఊబిలో నెట్టిందని ప్రభుత్వం పై మార్పు తెచ్చి కాంగ్రెస్ను గెలిపిస్తే ఇప్పటివరకు సర్పంచులకు బిల్లులు ఇవ్వక పోవడం ప్రభుత్వ పనితీరు బాగోలేదంటూ పలువురు వాపోతున్నారు. గ్రామానికి ప్రథమ పౌరుడు అంటే సర్పంచ్ వారు చేయాల్సిన బాధ్యత ఏంటిదంటే గ్రామ రక్షణతో పాటు మహిళా రక్షణలో గ్రామంలో అక్షరాస్యత పెంచడం ముందుండాలని అర్థం. ఇవేవీ పట్టించు కోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై కట్ట కట్టుకొని ఎందుకు చూపుతున్నారని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# గుండెపోటు వచ్చిన ఈర్యా నాయక్ కు మెరుగైన చికిత్స అందించాలి





**-లగచర్ల గటనలో నిందితుడిగా ఉన్న ఈర్యా నాయక్ ను ఉగ్రవాదిలా ట్రీట్ చేయడం సరికాదు**

**-గిరిజన సంక్షేమ సంఘ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్**

**అందోలు, డిసెంబర్12 (ప్రజాజ్యోతి):**

లగచర్ల గటనలో నిందితుడిగా సంగారెడ్డి జైలులో ఉన్న ఈర్యానాయక్ కు గురువారం ఒక్కసారిగా గుండెపోటు రావడంతో పరీక్షల నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందజేస్తున్నారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ ఈర్యానాయక్ ను హాస్పిటల్ వద్ద పరామర్శించారు. అనంతరం జైపాల్ నాయక్ మీడియాతో మాట్లాడారు. గుండెపోటుతో బాధపడుతున్న ఈర్యానాయక్ ను ఒక దేశ ద్రోహిలా ట్రీట్ చేయడం సహేతుకం కాదని పోలీసుల తీరును తప్పుబట్టారు. ఈర్య నాయక్ కు ఏదైనా జరిగితే ఊరుకునేది లేదని అన్నారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ఈ ఈర్యా నాయక్ ను ఉగ్రవాదిలా ట్రీట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. జైలులో ఉన్న ఈర్యానాయక్ కు గుండెపోటు రావడంతో అతని ఆరోగ్యం పట్ల బార్య, తల్లిదండ్రులు ఆందోలన చెందుతున్నారని ప్రభుత్వం అతనికి మెరుగైన చికిత్స అందజేయాలని అన్నారు. గుండె నొప్పితో బాధపడుతున్న వ్యక్తిని గొలుసులతో బంధించి హాస్పిటల్ కు తీసుకురావడం దారుణం అన్నారు. తన భూమిని కాపాడుకోవడానికి పోరాడిన రైతును ఆరోగ్యం బాలేని స్థితిలో కూడా ఉగ్రవాదిలాగా బావించి ఇనుప సంకెళ్ళతో బందించిన ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## మృతుల కుటుంబాల పరామర్శించిన మాజీ మంత్రి ,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



**చిన్న కోడూర్ ,డిసెంబర్ 12( ప్రజా జ్యోతి ):**

మండల పరిధి పెద్దకోడూర్ .సలేంద్రి గ్రామాలలోని మృతుని కుటుంబాల ను పరామర్శించిన మాజీ మంత్రి ,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెలేటి రాధాకృష్ణ శర్మ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, మాజీ సర్పంచులు ,లింగం మధు, ఎంపీటీసీ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన మహిపాల్ రెడ్డి




**రాయపోల్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి**

బేగంపేట నూతన ఎస్ఐ గా గురువారం డి మహిపాల్ రెడ్డి పదవీ బాధ్యతలు తీసుకున్నారు గురువారం మర్యాదపూర్వకంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ మేడమ్ ను కలసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ మేడం మహిపాల్ రెడ్డి ని అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటు లో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. హెల్మెట్ వినియోగము త్రిబుల్ రైడింగ్ తదితర అంశాల గురించి వాహన దారులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

## ట్రైనీ ఎస్ఐలకు శిక్షణ తరగతులు

**- నారాయణఖేడ్ డి.ఎస్.పి వెంకటరెడ్డి.**

**నారాయణఖేడ్:**

పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఆరు స్టేషన్లకు సంబంధించి ఏర్పాటు చేసిన టీం సభ్యులకు శిక్షణ తరగతుల గురించి డిఎస్పి పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన పోలీసు సిబ్బందికి కూంబింగ్ లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. నారాయణఖేడ్ మారుమూల ప్రాంతాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలను ఆరు పోలీస్ స్టేషన్ పరిధిలో కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట నారాయణఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి డివిజన్ పరిధిలోని ఎస్సై శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన సిఎం కప్ పోటీలు



**జహీరాబాద్, డిసెంబర్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )**

కోహీర్ ప్రజాపాలన ఉత్సవ్ కార్యక్రమం భాగంగా కోహిర్ మండలం జూనియర్ కళాశాల మైదానంలో సిఎం కప్ క్రీడలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కావేలీ విద్యార్థులు ఖో ఖో బాలికల విభాగంలో సునీత ప్రథమ స్థానంలో నిలిచారు. బాలికల రన్నింగ్ సీనియర్‌లో షఫియా బేగం ప్రథమ స్థానం, బాలికల జూనియర్‌లో షామాబేగం ప్రథమ స్థానం, బాలికల సబ్ జూనియర్‌లో ఫరియా బేగం ప్రథమ స్థానం సాధించారు. బాలుర జూనియర్ విభాగంలో యాసిర్ అలీ ప్రథమ స్థానంలో నిలిచాడు. ఖో ఖోబో బాలురు జూనియర్‌లో రవి ద్వితీయ స్థానంలో గెలుచుకుంది. ఈ అద్భుత విజయానికి ఉత్తీర్ణులైన విద్యార్థులు మరియు పీఈటీ సురేఖ కు మ మండల్ పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ భారతి, ప్రధానోపాధ్యాయురాలు ఎలిజబెత్ రాణి మరియు ఉపాధ్యాయులు రజియుద్దీన్, రాకేష్, మహమ్మద్ ఇలియాస్ అహ్మద్, అబ్దుల్ హాయి, ఉజ్వల, అశోక్ .హాజీరా బేగం, మమత, సంగీత, అభినందించారు.

## కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

**– సిద్దిపేట జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి అనిల్ గౌడ్**



**రాయపోల్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి**

ఏడాది ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని సిద్దిపేట జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి అనిల్ గౌడ్ అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చి రాష్ట్రాన్ని దోచుకొని దాచుకున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్తు, తోపాటు దేశంలోనే ఏ రాష్ట్రం లో చేయని విధంగా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిందన్నారు. గత ప్రభుత్వంలో నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినంక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందన్నారు.

## అంబేద్కర్ యూనివర్శిటీ ఉప కులపతి గంటా చక్రపాణికి అభినందనల వెల్లువ

**కూకట్ పల్లి, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) :**

హైదరాబాద్ లోని అంబేద్కర్ యూనివర్శిటీ వీసీ చాంబర్ లో గురువారం జేఎన్టీయుహెచ్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మంద రంజిత్ కుమార్, రాష్ట్ర మాల సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ గంటా చక్రపాణి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చక్రపాణిగారికీ డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంకీ వైస్ చాన్సలర్ గా నియమించడం గర్వంగా ఉందని, తమ జాతికి చెందిన వారికి ఉన్నత పదవి రావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా అర్హత కలిగిన మాల ప్రొఫెసర్లకు ప్రభుత్వంలోని ఉన్నత పదవులు దక్కేలా చూడాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ అభినందనల కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ



అధ్యక్షుడు జి. చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద రంజిత్ కుమార్, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సమస్యలు పరిష్కరించాలి

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 12( ప్రజా జ్యోతి )**

కల్లు గీత వృత్తి కార్మికులు ప్రమాదంలో ఉన్నారని ప్రమాద నివారణకు ప్రభుత్వం ఇచ్చిన సేఫ్టీ కిట్లు 10వేలు మాత్రమే పంపిణీ చేశారని డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గీత కార్మికుల బహిరంగ సభలో గీత కార్మికులకు పెండింగ్ లో ఉన్న 7కోట్ల 90లక్షల రుపాయలను ఎక్స్ గ్రేసియాను విడుదల చేస్తానని చెప్పడం చాలా సంతోషం అన్నారు .నెక్లస్ రోడ్ లోని నీరా కేఫ్ నందనంలోని నీరా ప్రాజెక్టును స్వాదీనం చేసుకొని వాటిని టాడి కార్పొరేషన్ ద్వారా నిధులను కెటాయించి కల్లు గీతా కార్మికులకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి దానికి సభ్యులను నియమించి కార్పొరేషన్ ద్వారా గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు.గత ప్రభుత్వంలో కులాల వారిగా విడదీసి కులాల్లో భేదాభిప్రాయాలు సృష్టించారని అన్నారు.గీతా వృత్తిని నిర్లక్ష్యం చేశారని మూసి నది పరివాహక ప్రాంతంలో కల్లు కలుషితమైనదని తల్లి చేసిన మేలు కల్లు చేస్తుందనే గీతన్నల నమ్మకం అలాంటిదని .అలాంటి వృత్తిని టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం



చేయడం మూలంగా గీత కార్మికులు చెట్టుపైనుండిపడి చనిపోయారన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో సొసైటీలను పునరుద్ధరించాలని టాడి టాపర్లకు ద్విచక్రవాహనాలు అందించాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గీత కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు సమిక్షించి ప్రమాదం అంచులో ఉన్న గీత కార్మిక కుటుంబాల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల అంజయ్య, మల్లేబోయిన రమేష్ గౌడ్, శోబన్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**– సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి**

**– బస్తేపూర్ గ్రామంలో సిపిఐ సభ్యత్వ నమోదు జెండా ఆవిష్కరణ**



**చేవెళ్ల డిసెంబర్ 12(ప్రజా జ్యోతి):**

సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాలను గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని బస్తేపూర్ గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి ఒగ్గు సత్యనారాయణ అధ్యక్షతన సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి హాజరై సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామంలో పార్టీ కార్యకర్తలకు సభ్యత్వ నమోదు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా గ్రామ గ్రామాన గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ జెండాలను ఎగురవేయాలని పార్టీ సభ్యత్వాన్ని ప్రజా సంఘాల నిర్మాణానికి కృషీ చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తి రెడ్డి, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, లలిత, సుగుణమ్మ, రఘు, మల్లేష్, వడ్డే పెద్ద అనంతయ్య, వడ్డే చిన్న అనంతయ్య, బి మానయ్య, డి విటలయ్య, సువర్ణ వెంకటమ్మ, జంగయ్య, డి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐహెచ్ఎం లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- ఆనందోత్సాహాలతో క్రిస్మస్ గాలా లంచ్
- ముఖ్య అతిథిగా సంజయ్ కె. ఠాకూర్, ప్రిన్సిపాల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ హైదరాబాద్

శేరిలింగంపల్లి,డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):

ప్రఖ్యాత కేంద్ర ప్రభుత్వ సంస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఐహెచ్ఎం) హైదరాబాద్ డీడీ కాలనీ క్యాంపస్‌లో క్రిస్మస్ గాలా లంచ్ ఘనంగా జరిగింది.ఈ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా సంజయ్ కె. ఠాకూర్,ప్రిన్సిపాల్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ హాజరయ్యారు. ఇనిస్టిట్యూట్‌లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరిపారు.నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆనందోత్సాహాలలో మునిగి తేలారు.ఈ ఈవెంట్ సందర్భంగా ఇన్‌స్టిట్యూట్‌లో పండుగ వాతావరణం నెలకొంది.ఈ ఇనిస్టిట్యూట్‌ను అలంకరణతో అద్భుతగా మార్చారు.చేతితో తయారు చేసిన ఆభరణాలు, దండలతో ప్రతి మూలను అందంగా తీర్చిదిద్దారు. అద్భుత అలంకరణతో మాయా ప్రపంచాన్ని సృష్టించారు. ఇన్-హౌస్ బ్యాండ్ ఫ్లూట్ మంత్రముగ్ధులను చేసింది. క్రిస్మస్ పాటలు ఎంతగానో అలరించాయి. పండుగ ఆనందాన్ని మరింత పెంచడంలో ఇవన్నీ ఎంతగానో సహకరించాయి.ఈ పండుగ వేడుకలో ఐహెచ్ఎం యువ చెఫ్ లు తమ కుకింగ్ ను ప్రదర్శించారు.రోస్ట్ టర్కీ, స్టోలెన్ వంటి క్రిస్మస్ ప్రత్యేక వంటకాలు,హుమస్ మెజ్జే, కోక్ ఆ వెన్ వంటి అంతర్జాతీయ వంటకాలు తయారు చేశారు.ఈ వంటకాలతో భోజనాలు పెట్టారు.ఈ ఈవెంట్‌కు విచ్చేసిన ఇతర చెఫ్స్ తో మాట్లాడే అవకాశం ఈ ఇనిస్టిట్యూట్ చెఫ్స్ కు కలిగింది.ఇది కుకింగ్లో ఇతర చెఫ్స్ జ్ఞానాన్ని అవగతం చేసుకునే అవకాశాన్ని ఇచ్చింది. ఇది విద్యార్థులకు ఎంతగానో



ఉపయోగపడింది. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ మార్గదర్శకుడు, సలహాదారుడు అయిన ప్రసిద్ధ సెలెబ్రిటీ చెఫ్ హర్పాల్ సోఖీ ఈ ఈవెంట్‌కు హాజరు కాలేకపోయారు.అయితే, ఆయన విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఆయన తన అనుభవంతో రాసిన ది బిర్యానీ లీడర్' పుస్తక ప్రతులను కూడా పంపించారు. ఈ పుస్తకం నాయకత్వం,నిర్వహణపై విభిన్న దృక్పథాలను అందిస్తుంది. వ్యూహాలు, ఒత్తిడిని నివారించడం, నైతికత పెంపొందించడం పై విలువైన జ్ఞానాన్ని అందిస్తుంది. ఈ సందర్భంగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ సంజయ్ కే ఠాకూర్ మాట్లాడుతూ హాస్పిటాలిటీ విద్యలో హైదరాబాద్ ఐహెచ్ఎంకు ఎనలేని పేరు ప్రఖ్యాతులు కలవన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కావాల్సిన నైపుణ్యాలు,జ్ఞానాన్ని అందించడంలో ముందంజలో ఉన్నామని చెప్పారు.ఈ సంస్థకు యాభై ఏళ్ల చరిత్ర ఉందన్నారు.ఈ కార్యక్రమంలో 5 స్టార్ హోటళ్ల ఎగ్జిక్యూటివ్ చెఫ్స్, ప్రముఖ స్టాండ్ అలోన్ రెస్టారెంట్ల ప్రతినిధులు,ఏరియా డైరెక్టర్స్ (హెచ్ఆర్), ట్రైనింగ్ మేనేజర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్

ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి

కల్లు గీత వృత్తి కార్మికులు ప్రమాదంలో ఉన్నారని ప్రమాద నివారణకు ప్రభుత్వం ఇచ్చిన సేఫ్టీ కిట్లు 10వేలు మాత్రమే పంపిణీ చేశారని డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు.ఎల్ బి నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గీత కార్మికుల బహిరంగ సభలో గీత కార్మికులకు పెండింగ్ లో ఉన్న 7కోట్ల 90లక్షల రుపాయలను ఎక్స్ గ్రేసియాను విడుదల చేస్తానని చెప్పడం చాలా సంతోషం అన్నారు .నెక్లస్ రోడ్ లోని నీరాకేఫ్ నందనంలోని నీరా ప్రాజెక్టును స్వాదీనం చేసుకొని వాటిని టాడి కార్పొరేషన్ ద్వారా నిధులను కెటాయించి కల్లు గీతా కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి సభ్యులను నియమించి కార్పొరేషన్ ద్వారా గీత కార్మికుల సమస్యలు పరిష్కరించే వలసినదిగా కోరుతున్నాను.దీని తద్వారా గీతా కార్మికుల ఉపాధి మెరుగుపరుస్తుందని అన్నారు.గత ప్రభుత్వంలో కులాల వారిగా విడదీసి కులాలో వైషమ్యాలు సృష్టిస్తున్నారని అన్నారు. గీతా వృత్తిని నిర్లక్ష్యం చేశారని మూసి నది పరివాహక ప్రాంతంలో కల్లు కలుషితమైనదని తల్లి చేసిన మేలు కల్లు చేస్తుందనే గీతన్నల నమ్మకం అలాంటిది.అలాంటి వృత్తిని టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం మూలంగా గీత కార్మికుల



చెట్టుపైనుండి పడి చనిపోయారు.వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి టాడి టాపర్ ద్వారా ఆర్థిక సహాయం అందించి ఆయా గీత కార్మికుల కుటుంబాలను ఆదుకున్నవారు అవుతారు. అని అన్నారు ఏజెన్సీ ప్రాంతంలో సొసైటీలను పునరుద్దరించాలని టాడి టాపర్లకు ద్విచక్ర వాహనాలు అందించాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి క్రిష్ణా రావు గీత కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు సమిక్షించి ప్రమాదం అంచులో ఉన్న వృత్తి కుటుంబాల సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల అంజయ్య మల్లేబోయిన రమేష్ గౌడ్ ముదిరాజ్ గోపాల్ శోబన్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 17న పోలింగ్ స్టేషన్ల తుది జాబితా ఎంపీడీవో నరేందర్ రెడ్డి

- రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

యాచారం, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):

త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలోని తన ఛాంబర్లో ఎంపీడీఓ నరేందర్ రెడ్డి రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు ఎంపిక చేయబడిన పోలింగ్ స్టేషన్ల జాబితాలను రూపొందించామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ అనుమతితో పోలింగ్ స్టేషన్ల తుది జాబితాలను ఈ నెల 17న



ప్రదర్శనకు ఉంచుతామన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ శ్రీలత, సూపరింటెండెంట్ శైలజ, నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప 18 కలశాల పడి పూజలో పాల్గొన్న సీనియర్ నాయకులు జిల్లా గణేశ్ నేత



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 12(ప్రజా జ్యోతి )

శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఆటో స్టాండ్ 40 ఫీట్ రోడ్డులో గల వెంకటరమణ గురుస్వామి 18 సంవత్సరాల కలశ పూజలో భాగంగా తన ఇంటి వద్ద పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ వెంకట రమణ గురుస్వామి ఆహ్వాన మేరకు సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది, ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయం

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 12(ప్రజా జ్యోతి )

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు కార్యాలయంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలు పరిష్కరించాలని మరియు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారుల తో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగనున్న వివిధ శుభకార్యాలకు, సేమి క్రిస్మస్ వేడుకలకు హాజరుకావాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## డాక్టరేట్ అవార్డు గ్రహీత ఎల్లంపల్లికి సన్మానం.

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 12(ప్రజా జ్యోతి )

ప్రముఖ జర్నలిస్ట్ ఎల్లంపల్లి నరసింహులు కు "ద అమెరికన్ యూనివర్సిటీ యుఎస్ఎ " డిసెంబర్ 1న ముంబైలోని సోఫియా బాబా ఆడిటోరియంలో నిర్వహించిన కాన్వకేషన్ లో భాగంగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా పీపుల్స్ న్యూస్ తెలుగు దినపత్రిక సిఎండి కే శ్రావణ్ కుమార్ గురువారం పత్రిక ప్రధాన కార్యాలయంలో ఎల్లంపల్లి నరసింహును ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మిత్రుడు నరసింహులు గత 12 సంవత్సరాలుగా మీడియా రంగంలో అందించిన విశేష సేవలకు గుర్తింపుగా" ద అమెరికన్ యూనివర్సిటీ యు.ఎస్.ఎ " గుర్తించి డాక్టరేట్ పట్టాను అందజేయడం ఎంతో సంతోషమన్నారు. మున్ముందు ఇలాంటి అవార్డులు, ఎన్నో అందు కోవాలని ఆయన ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 12(ప్రజాజ్యోతి)

పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ 4వ వార్డులోని బృందావన్ కాలనీలో 8.5 లక్షల రూపాయలు,బ్యాంక్ కాలనీలో 4.5 లక్షల రూపాయల నిధులతో నూతన సి.సి.రోడ్డు పనులకు పెద్ద అంబర్పేట్ మున్సిపల్ చైర్మన్ పండుగుల జయశ్రీ రాజుతో కలిసి అభివృద్ధి పనులకు స్థానిక కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బృందావన్ కాలనీ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి,బ్యాంక్ కాలనీ ప్రెసిడెంట్ రాకేష్ గౌడ్,సంతోష్ గౌడ్,ఏఈ సుమంత్,కాంట్రాక్టర్ స్వామి,పద్మ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్పీడ్ రోలర్ స్కేటింగ్ లో 2 రజత పతకాలు సాధించిన హైదరాబాద్ విద్యార్థి

శేరిలింగంపల్లి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):



మైసూర్ లో డిసెంబర్ 05 నుంచి 11 వరకు జరిగిన 62వ జాతీయ స్పీడ్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్-2024లో తెలంగాణ హైదరాబాద్ కు చెందిన గుడ్ల అర్ణవ్ 2 రజత పతకాల తో మొదటి స్థానంలో నిలిచాడు. సికింద్రాబాద్ మచ్చ బొల్లారానికి చెందిన గుడ్ల అర్ణవ్ ఆల్వాల్ లోని భాష్యం స్కూల్ లో 5 వ తరగతి చదువు తున్నాడు. కాగా అర్ణవ్ ఇప్పటి వరకు జిల్లా నుండి 3 రజత పథకాలు, రాష్ట్ర స్థాయిలో 5 బంగారు పథకాలు సాధించాడు. ఓపెన్ నేషనల్ స్కేటింగ్ రేసింగ్ లో 2 రజత పతకాలు సాధించాడు.

# ఘనంగా ఆక్స్‌ఫర్డ్ స్కూల్ 44వ వార్షిక క్రీడా దినోత్సవం




ముషీరాబాద్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) :

ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హైస్కూల్ 44వ వార్షిక క్రీడా దినోత్సవం స్కూల్ క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మేజర్ జనరల్ రాజేష్ కుంద్రా(రిటైర్డ్) స్కూల్ డైరెక్టర్ మణికొండ ప్రార్థనతో కలసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా జ్యోతిని వెలిగించి, అనంతరం క్రీడా పతాకాన్ని ఎగురవేశారు. సీబీఎస్ఇ విద్యార్థులచే 'నమో నమో నమో శంకర' నృత్యం, ఎస్ఎస్సి విద్యార్థులచే యోగా, కరాటే ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఓయూ ఎడ్యుకేషన్ ఫ్యాకల్టీ, డీన్ సీనియర్ ప్రొ.రాజేష్ కుమార్, సీబీఐటీ మాజీ ప్రిన్సిపల్, డైరెక్టర్ డా.ఐ.రామచంద్రారెడ్డి, మేనేజర్ మైఖేల్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం వివిధ క్రీడా విభాగాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం శుభ పరిణామం

- సిఐ నరసింహారావు
- ఎంపీడీఓ, ఎంఈఓ సంయుక్త పర్యవేక్షణలో సిఎం కప్ క్రీడలు
- క్రీడాకారుల కోలాహలం నడుమ ముగిసిన క్రీడలు
- విజేతలైన క్రీడాకారులకు బహుమతుల ప్రధానం




యాచారం, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):

ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంఈఓ పాండురంగారెడ్డి సంయుక్త పర్యవేక్షణలో మూడు రోజులుగా యాచారం జడ్పీ హైస్కూల్ వేదికగా హెచ్ఎం నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ -2024 క్రీడా వేడుకలు క్రీడాకారుల కోలాహలం నడుమ అట్టహాసంగా ముగిశాయి. ముగింపు ఉత్సవాల్లో సిఐ నరసింహారావు, ఎస్ఐ మధు పాల్గొన్నారు. సిఐ మాట్లాడారు. క్రీడాకారులు గ్రామస్థాయి నుంచే మరింత బలోపేతమయ్యేలా ప్రభుత్వం క్రీడా కారులను ప్రోత్సహించడం శుభ పరిణామం అన్నారు. మండల స్థాయిలో అత్యుత్తమ క్రీడా నైపుణ్యాలను కనబరిచిన క్రీడాకారులు అదే తరహాలో జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి రాణించాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించాలన్న దృక్పథంతోనే క్రీడల్ని నిర్వహించారన్నారు. యువత స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందవచ్చన్నారు. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించిన క్రీడాకారులందరిని అభినందిస్తున్నామని అన్నారు. హెచ్ఎం నరసింహ మాట్లాడుతూ క్రీడాకారులు అద్భుతంగా రాణించేలా పిడి, పిఈటిలు తోడ్పాటును అందించడం అభినందనీ యమన్నారు. మండల స్థాయి క్రీడల్లో సమన్వయకర్త మల్లేశ్ మాట్లాడుతూ మండల స్థాయిలో ఉత్తమ నైపుణ్యాలను కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయికి పంపనున్నట్లు తెలిపారు. అనంతరం గెలుపొందిన ఆయా గ్రామాల క్రీడాకారులకు సిఐ బహుమతుల్ని ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు కృష్ణ, శివ, మల్లేశ్, శ్రీనివాస్, బాస్కర్, టీచర్లు గోవర్ధన్చారి, గోపాల్, లక్ష్మయ్య, వెంకటేశం, బోజయ్య, సీతారాం పలు గ్రామాల క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# కొండ వెంకట రంగారెడ్డి సేవలు చిరస్మరణీయం

- మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం
- కె.వి రంగారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు బిజెపి నాయకులు



చేవెళ్ల డిసెంబర్ 12(ప్రజా జ్యోతి):

కొండ వెంకట రంగారెడ్డి సేవలు చిరస్మరణీయమని చెవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి కొండా వెంకట రంగారెడ్డి 133 వ జయంతిని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో బీజేపీ నేతలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, కేవీ రంగారెడ్డి కొడుకు డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ సాధన, మనుమడు రాందేవ్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల షాబాద్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రత్నం కొండ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... కేవీ రంగారెడ్డి పట్టుదలకు మారు పేరన్నారు. ఆయన పేరునే జిల్లా ఏర్పడిందని గుర్తుచేశారు. ఆయన ఉప ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధిలో భాగమై రెవెన్యూ మంత్రిగా పేదల కోసం ఎన్నో భూ సంస్కరణలు తీసుకొచ్చారని కెవిఆర్ ను కొనియాడారు. కౌలుదారుల హక్కుల చట్టాన్ని రూపొందించి, దున్నేవాడికే భూమి అన్న నినాదాన్ని నిజం చేసి నిరుపేదలకు భూములు పంచిన వ్యక్తిగా కీర్తి పొందారన్నారు. పిల్లలు మహిళలు రైతుల హక్కుల కోసం ఆయన చేసిన గొప్ప పనిని వారి అనుభవాన్ని గుర్తు చేసుకుని కట్టుబడి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఆయన స్ఫూర్తితో మనవడు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జిల్లాను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అంతకు ముందు ఆయన కూతురు సాధన మాట్లాడుతూ.. నాన్న చదువుకు విలువ ఇచ్చేవారని, ఆయన స్ఫూర్తితోనే తాను, అన్నయ్య డాక్టర్లు, మరో నలుగురు ప్రొఫెసర్లు అయ్యారని చెప్పారు. ఏ రంగంలో ఉన్నా ప్రజాసేవ చేయాలని చెప్పేవారని గుర్తుచేశారు. ఎక్కడున్న తామంతా ప్రజా సేవా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ధార్మిక శాఖ సభ్యుడు కేశపల్లి వెంకట్ రాం రెడ్డి, బీఎస్ఎన్ఎల్ అడ్వైజింగ్ కమిటీ సభ్యుడు సామ మాణిక్య రెడ్డి, మండల అధ్యక్షుడు పాండు రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి, ఓ బి సి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షుడు గౌండ్ల కృష్ణా గౌడ్, కానాపురం మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మల్లారి వైభవ్ రెడ్డి, మచ్చిందర్ రెడ్డి, మహేందర్, బర్ల కృష్ణ, మధుసూదన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, రాజు, కృష్ణకాంత్, శర్వ లింగం, అద్దెల్ల శ్రీనివాస్, జయసింహా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే గ్రంథాలయ చైర్మన్



చేవెళ్ల డిసెంబర్ 12(ప్రజా జ్యోతి):

గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్-2024 టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మొయినాబాద్ మండలాల సీఎం కప్ గురువారం ముగిసాయి. సీఎం కప్ విజేతలకు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి బహుమతులు అందజేశారు. ఫైనల్ మ్యాచ్ కి ముందు ఎమ్మెల్యే యాదయ్య చైర్మన్ మధుసూదన్ రెడ్డి కబడ్డీ ఆడి అందరిని ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే ప్రభుత్వం సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహిస్తుందన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరిక దృఢత్వాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో షాబాద్ దర్శన్, వేణుగోపాల్, లక్ష్మణ్, మహేందర్ ముదిరాజ్, రామ్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రాఘవరెడ్డి, రాజు గౌడ్, ప్రవీణ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఫిజికల్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థిని క్లాస్ నుండి బహిష్కరించిన యాజమాన్యం.

- యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి...
- ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్...

కూకట్ పల్లి, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) :

కొంపెల్లిలోని ఢిల్లీ వరల్డ్ పబ్లిక్ స్కూల్లో అయ్యప్ప మాల వేసుకున్నాడని క్లాస్ రూమ్‌కి అనుమతించకుండా ఇంటికి పంపిన సిబ్బంది, యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్డిమాండ్ చేశారు. సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ కొంపల్లి మునిసిపల్ పరిధిలో అయ్యప్ప మాల ధారణ విద్యార్థి అవమానించారని అన్నారు. ఢిల్లీ వరల్డ్ స్కూల్ ,కొంపల్లి లో ఉన్న విద్యార్థి అయ్యప్ప స్వామి దీక్ష వహించి స్కూల్ కి వస్తే ఆ విద్యార్థి ని తరగతి గదిలో కాకుండా లైబ్రరీలో కూర్చో పెట్టారని అసహనం వ్యక్తం చేశారు. రేపటి నుండి దీక్షా వస్త్రాలతో స్కూల్ కు రావద్దని సర్క్యులర్ జారీ చేసిన ఢిల్లీ వరల్డ్ స్కూల్ యాజ మాన్యం జారీ చేశారని అన్నారు. ఆ విద్యార్థి తండ్రి తో ఫోన్ లో మాట్లాడిన ఫోన్ కాల్ రికార్డింగ్ సోషల్ మీడియా లో చక్కర్లు కడుతుందని అన్నారు. ఢిల్లీ వరల్డ్ స్కూల్ మేనేజ్మెంట్ ప్రవర్తనకు వ్యతిరేకం గా స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ నాయకులు స్కూల్ ముందు నిరసనకు దిగారు. యాజమాన్యం దిగివచ్చి క్షమాపణ లేఖ ఇచ్చింది. ఇకపై పాఠశాలలో ఇలాంటివి జరగవని యాజమాన్యం తెలిపిందని అన్నారు.



# సీఎం సహాయ నిధి నిరుపేద కుటుంబాలకు కొండంత అండ

-దుబ్బాక నియోజకవర్గ మన్ కీ బాత్ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్

రాయపోల్ /దౌల్తాబాద్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి

పేద ప్రజలు అనారోగ్యానికి గురైతే కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స తీసుకోవాలంటే ఎంతో కష్టతరమవుతుందని సీఎం సహాయనిధి పథకం ద్వారా లబ్ధిపొందుతూ మెరుగైన వైద్యం చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని దుబ్బాక నియోజకవర్గ మన్ కీ బాత్ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు సూరంపల్లి గ్రామంలో జ్ఞానగారి నర్సింలుకు 44,500 వేల సీఎం సహాయ నిధి చెక్కును అందజేయడం జరిగిందన్నారు. నిరుపేద కుటుంబాల ప్రజలు అనారోగ్యానికి గురైతే వైద్యం చేయించుకోవాలనుకుంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నదని అలాంటిది సీఎం సహాయ నిధి ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులలో కూడా చికిత్స తీసుకోవచ్చన్నారు. పేదల పక్షాన పోరాడే ప్రజా నాయకులు ఎంపీ రఘునందన్ రావు, ఆయన సహకారంతోనే సీఎం సహాయం నిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎవరు అనారోగ్యానికి గురైన సీఎం సహాయంనిధి పథకం ద్వారా లబ్ది పొందాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చిందం నర్సింలు,కేసోల్ల యాదయ్య, వరిగంటి కిరణ్, దోమల బాలరాజు, గట్ల కనకయ్య, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సిద్దిపేట జిల్లాకు పూర్తి స్థాయి ఈడిని నియమించండి

- ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ను కోరిన కాంగ్రెస్ నాయకులు

రాయపోల్/ దౌల్తాబాద్,డిసెంబర్12 ప్రజా జ్యోతి):

తెలంగాణ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం తో హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని ఎస్సీ కార్పోరేషన్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. సిద్దిపేట జిల్లా ఎస్సీ కార్పోరేషన్ కు పూర్తి స్థాయి ఈడి ని నియమించాలని కోరారు.దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాలు త్వరితగతిన అందించేవిధంగా చొరవ చూపాలని ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతంను కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన దుబ్బాక నియోజకవర్గ ఎస్సీ కుటుంబాలకు లబ్ధిచేకూరేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, రాంపూర్ తాజా మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సిందం శశికాంత్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి తదితరుల ఉన్నారు.



# సమగ్ర-శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

అందోలు, డిసెంబర్12 (ప్రజాజ్యోతి)

సీఎం రెవంత్ రెడ్డి సమగ్రశిక్ష ఉద్యోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలంటూ జిల్లా కేంద్రంలో సమగ్రశిక్ష ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మె కొనసాగుతున్నది. జిల్లా కేంద్రంలో జరుగుతున్న సమ్మెలో గురువారం అందోలు నుండి పాల్గొన్న సిఆర్పీ శ్రీనివాస్ తన తోటి ఉద్యోగుల బతుకు చిత్రాన్ని వివరించే 'పని ఏమో మోపడాయె – పైసలేమో తక్కువాయె' అంటూ పాట పాడి ప్రభుత్వానికి తమను రెగ్యులర్ చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమగ్రశిక్ష ఉద్యోగులు చాలీచాలని జీతాలతో, ఉద్యోగ భద్రత లేకున్నా.. సెలవులు లేకున్నా.. తక్కువ వేతనాలకు పని చేస్తున్నారని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే తాము మాత్రం అదే తక్కువ జీతానికి పనిచేస్తూ కుటుంబ భారాలను మోస్తూ చితికిపోతున్నామన్నారు. ఎన్నాళ్లు ఉంటామో తెలియని, బద్రతలేని, బతుకులు మార్చని ఉద్యోగంలో గొడ్డు చాకిరి చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. గతంలో ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి మాకు ఇచ్చిన హామీ మేరకు మా సేవలను గుర్తించి, మాట నిలబెట్టుకోవాలని కోరారు. సమ్మె ద్వారా ప్రభుత్వానికి మా కడుపుమంట తెలియాలని చేస్తున్న పోరాటమే తప్ప మావి గొంతెమ్మ కోరికలు కావని, చేస్తున్న పనికి తగిన వేతనం అందుకోలేక ఆగమవుతున్న బతుకులను ప్రభుత్వం ఆదుకుంటుందనే నమ్మకంతో సమ్మె బాట పట్టినట్లు తెలిపారు. పలు మార్లు వివిధ వేదికల ద్వారా అందించిన వినతులకు ప్రభుత్వ తీరులో కదలిక లేకపోవడంతో సమ్మె తప్ప మరో మార్గం లేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం సమగ్రశిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేసారు.

# గీతాంజలి స్కూల్ 40వ వార్షికోత్సవానికి పూర్వ విద్యార్థులకు ఆహ్వానం




ముషీరాబాద్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) :

నగరంలోని గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తన 40వ వార్షికోత్సవాన్ని త్వరలో జరుపనున్నట్లు గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఎండీ జైకరణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంబరాలకు పాఠశాల పూర్వ విద్యార్థులందరినీ ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. అసోసియేట్ డైరెక్టర్ మాధవి చంద్ర మాట్లాడుతూ వేడుకల కోసం నమోదు చేసుకోవడానికి, పూర్వ విద్యార్థులు గీతాంజలి పూర్వ విద్యార్థుల పోర్టల్‌ను సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కార్తీక్ రమణ, అత్యంత సీనియర్ పూర్వవిద్యార్థి, అలుమ్ని కమిటీ మాజీ అధ్యక్షుడు సుయోధన్ తదితరులు పాల్గొని గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకురాలు డా. గీతా కరణ్‌ను పరిచయం చేశారు.

# అయ్యప్ప మహా పడి పూజలో పాల్గొన్న సీనియర్ నాయకులు జిల్లా గణేశ్



కూకట్ పల్లి, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) :

శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఆటో స్టాండ్ రోడ్డులో గల వెంకట రమణ గురుస్వామి 18 సంవత్సరాల కలశ పూజలో భాగంగా తన ఇంటి వద్ద పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వెంకట రమణ గురు స్వామి ఆహ్వాన మేరకు సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రుడయ్యారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ కృషి నేటికీ ఎందరికో స్ఫూర్తిదాయకం

అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షులు మంద లింగం మాల్ లో అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ

యాచారం, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):

అణగారిన, అంటరాని వర్గాల హక్కుల కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన ఎనలేని కృషి నేటికి ఎందరికో స్ఫూర్తినిస్తుందని అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ అధ్యక్షులు మంద లింగం అన్నారు. మండల పరిధిలోని మాల్ లో గురువారం బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మంద లింగం. ఉపాధ్యక్షులుగా చిన్నోల్ల యాదయ్య, జనరల్ సెక్రటరీగా పోలే జంగయ్య. కోశాధికారిగా నల్లవెల్లి జంగయ్య. చిన్నోళ్ల శ్రీశైలం ఇతర కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకున్నారు. మహోన్నతమైన అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూనే ఆయన ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేస్తామని లింగం అన్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశంలో ప్రత్యేక పూజలు..!

- మాజీ మంత్రి లక్ష్మా రెడ్డి



నందిగామ, డిసెంబర్ 12(ప్రజాజ్యోతి):

నందిగామ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమానికి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి లక్ష్మా రెడ్డి హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నారాయణ రెడ్డి, కేశంపేట్ మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం.. కేసు నమోదు

సంగారెడ్డి డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి)



రాయికోడ్ మండల పరిధిలోని సంగాపూర్ గ్రామానికి చెందిన దూదుగొండ అనిత (26) సతీష్ పోయిన నెల 28వ తేదీ నుంచి కనబడడం లేదని స్థానిక పోలీస్ స్టేషన్లో వారి భర్త ఫిర్యాదు చేశారు. ఎస్సై నారాయణ వివరాల ప్రకారం.. గత 15 రోజుల క్రితం బంధువుల ఇంటికి వెళ్తున్నాను చెప్పి ఇంటి నుండి వెళ్లడం జరిగిందని, వారి బంధువుల మరియు చుట్టూ ప్రక్కల గ్రామాలలో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో గురువారం వారి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ ఫోటోలోని మహిళ కనిపించినచో ఈ క్రింది నెంబర్స్ 871 2656770 కు సమాచారం ఇవ్వగలరు.

## సక్సెస్ స్టడీ సర్కిల్ దారి చూపే వేదిక కావాలి

- మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు
- మండల కేంద్రంలో సక్సెస్ స్టడీ సర్కిల్ ప్రారంభం



యాచారం, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):

నిరుద్యోగ యువతకు సక్సెస్ స్టడీ సర్కిల్ దారి చూపే వేదిక కావాలని మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో నందివనపర్తికి చెందిన గౌర శ్రీనివాస్, నవీన్ కుమార్ ఏర్పాటు చేసిన సక్సెస్ స్టడీ సర్కిల్ ను గురువారం రాచర్ల వెంకటేశ్వర్లు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని సౌకర్యాలతో స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. పోటీ పరీక్షలు కోసం సన్నద్ధం అయ్యే ప్రతిభావంతులైన నిరుద్యోగులకు, విద్యార్థులకు స్టడీ సర్కిల్ ఉపయుక్తంగా ఉండాలని అన్నారు. స్టడీ సర్కిల్ ను నిరుద్యోగులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అరవింద్ నాయక్, మూదేఢ్ల వెంకట్ రెడ్డి, నర్రె శ్రీశైలం, సాజిద్, షాహిద్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విధి నిర్వహణలో క్రమ శిక్షణకు ప్రతిరూపం

- ఖజానా శాఖ అధికారి సాయిలు
- హైదరాబాద్ అసిస్టెంట్ సెక్రటరీ ఫైనాన్స్ గా పదోన్నతి పొందిన జిల్లా ఖజానా శాఖ అధికారి సాయిలు
- శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ (ప్రజాజ్యోతి )డిసెంబర్-12,

హైదరాబాద్ అసిస్టెంట్ సెక్రటరీ ఫైనాన్స్ గా పదోన్నతి పొందిన జిల్లా ఖజానా శాఖ అధికారి సాయిలుకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నాడు నూతన ఇన్చార్జి ఖజానా శాఖ అధికారిగా సత్య సోమేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో క్రమశిక్షణ, ఉన్నతాధికారి మన్ననలు పదోన్నతికి సోపానాలు గా నిలుస్తాయని ఇదే స్ఫూర్తిగా పనిచేసి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకాంక్షించారు. ఖజానా శాఖ అధికారి సాయిలు మాట్లాడుతూ మెదక్ లో 2021 నుండి నేటి వరకు ఖజానా శాఖ జిల్లా అధికారిగా బాధ్యతలు నిర్వహించానని బదిలీపై హైదరాబాద్ లో అసిస్టెంట్ సెక్రటరీ ఫైనాన్స్ గా నియమింప బడ్డానని మెదక్ జిల్లాలో .2021 నుండి నేటి వరకు నాకు అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ .రాహుల్ రాజ్ . కలెక్టరేట్ సిబ్బందికి , అధికారులకు, ఇతర శాఖాధిపతులకు ,జిల్లాలోని అన్ని శాఖల డీడీవో లకు , ట్రెజరీ శాఖ లోని అధికారులు మరియు స్టాఫ్ అందరికీ కృతజ్ఞతలు.మెదక్ జిల్లా ట్రెజరీ అధికారిగా సేవలు అందించగలగడం సంతృప్తికరంగా ఉందన్నారు.

## 14 న లోక్ జాతీయ అదాలత్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి లక్ష్మి శారద

మెదక్ (ప్రజాజ్యోతి )



జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మెదక్ న్యాయ స్థానముల సముదాయము కోర్ట్ కాంప్లెక్స్ మెదక్ గౌరవ జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ మరియు గౌరవ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ ఆదేశాల మేరకు ఛైర్పర్సన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మెదక్ శ్రీమతి పి.లక్ష్మీ శారద తేదీ: 14 న శనివారం నాడు పెండింగ్ కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ను నిర్వహిస్తోందని ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్, మెదక్ జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహించ బడుతుంది. ఈట్టి లోక్ అదాలత్ లో సివిల్, క్రిమినల్ కేసులు, భార్యభర్తల కేసులు, కుటుంబ తగాదాలు, మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, బ్యాంకు, ఫైనాన్స్ - చిట్ఫండ్ కేసులు మరియు ఇతర కెసులలో ప్రజలు మరియు కక్షి దారులు తమ పెండింగ్ లో ఉన్న రాజీ చేసుకునే అవకాశం ఉన్న కేసులలో రాజీ కుదుర్చుకుని కేసులను సత్వరంగా రాజీ కుదుర్చుకోవాలని కోరారు. మరియు జాతీయ లోక్ అదాలత్లో తమ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని అభ్యర్థించారు. లోక్ అదాలత్ లో ఎక్కువ మొత్తంలో కేసులను రాజీ కుదుర్చుకోవాలని కోరారు.

## నూతన అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించిన వైద్య అధికారి డాక్టర్ రాధిక

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 12:



తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మండలానికి అంబులెన్స్ వాహనాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్ణయించడం జరిగింది. అయితే అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండల పి.హెచ్ హాస్పటల్ కి నూతన అంబులెన్స్ వాహనాన్ని ప్రభుత్వం ఇవ్వడంతో అట్టి వాహనాన్ని పూజా కార్యక్రమం చేసి ప్రారంభించిన వైద్య అధికారి డాక్టర్ రాధిక. అనంతరం రాధిక మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ ఉండాలి ప్రజలకు సరైనటువంటి సమయానికి సేవలు అందించాలని ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర వైద్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో మన ఇటిక్యాల మండలానికి నూతన అంబులెన్స్ వాహనం రావడంతో చాలా సంతోషంగా ఉంది. మరియు ఇటిక్యాల మండల గ్రామ ప్రజలకు మరియు ఎర్రవల్లి మండల గ్రామ ప్రజలకు ఈ అంబులెన్స్ 24 గంటలు మీకు అందుబాటులో ఉంటుంది ఇంతకుముందు అంబులెన్స్ లేకపోవడంతో మన చుట్టుపక్కల గ్రామ ప్రజలంతా ఇబ్బందులు పడేవారు కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు ఇప్పటినుండి ఏ అత్యవసరం ఉన్న108 కు ఫోన్ చేస్తే మీగ్రామాలకు చేరుకుంటుందని ఇదంతా కూడా చుట్టుపక్కల గ్రామ ప్రజలు గమనించ వలసిందిగా కోరుతున్నాను.

## ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిని సన్మానించిన సగర సంఘం నాయకులు

నాగర్ కర్నూల్, డిసెంబర్ 11 ప్రజా జ్యోతి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం నాగర్ కర్నూల్ సగర సంగం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సగర సంగం నాయకులు గట్టు శ్రీనివాసులు,అల్లం రాములు, గుంటి చంద్ర నారాయణ, కొమ్ము శ్రీనివాసులు, కొమ్ము బాలయ్య, బంగారయ్య, విజయమ్మ పాల్గొన్నారు.

# ప్రకృతికి దగ్గరగా విద్యార్థుల పరిశోధనలు జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

నాగర్ కర్నూల్, డిసెంబర్ 12 ప్రజా జ్యోతి

విద్యార్థులు రూపొందించిన పలు అవిష్కరణలు ఆలోచనలను రేకెత్తించేలా ఉన్నాయని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు,నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలను గురువారం నాగర్కర్నూల్ జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల విద్యార్థులు దాదాపు 5000 మంది విద్యార్థులు ఎగ్జిబిట్లను తిలకించాలని డి ఈ ఓ రమేష్ కుమార్ అన్నారు.ప్రదర్శన వివరాలను విద్యార్థులు గైడ్ టీచర్లు తిలకించేందుకు వచ్చిన విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులు సందేహాలను తెలుసుకున్నారని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని ప్రకృతి గురించి తెలుసుకోవడమే సైన్స్ అని సమాజం గురించి తెలుసుకోవడం సోషల్ సైన్స్ అని అన్నారు.ప్రకృతికి దగ్గరగా పరిశోధనలు జరగాలని,సైన్స్ ప్రాముఖ్యతను



విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధన సాగించాలని డి ఈ ఓ అన్నారు. అసోంలోని గౌహతిలో జరిగిన 49వ జాతీయ బాల వైజ్ఞాన్ ప్రదర్శన 2022 పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులు లావణ్య నిహారిక, కమ్మగాని శ్రీవిద్య,జోహ లను కలెక్టర్ శాలువా మెమెంటో ప్రశంసా పత్రాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో 16 ఆర్గనైజింగ్ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు

తిమ్మాజీపేట డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)

గెలిచిన ఓడిన ప్రజల సమస్యలపై అలుపెరగని ధీరుడు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో గురువారం రోజు అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో హయాంలో ఉమ్మడి పాలమూరు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గా అదేవిధంగా నాలుగుసార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవి చూసినా కూడా బెదరకుండా నిర్భయంగా ధైర్యంగా ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి ప్రజల సమస్యల కొరకు కృషి చేశారన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని రాబోయే నాలుగేళ్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గం అభివృద్ధి తో పాటు రాబోయే రోజులలో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. కుమారుడు కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఎమ్మెల్యేగా తండ్రి కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉండడం నియోజకవర్గ



ప్రజల అదృష్టమన్నారు. వారి ఇద్దరి నాయకత్వంలో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి మాధవులు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాళ్ల వరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఉస్మాన్,అబ్దుల్ రావుఫ్, లక్ష్మీనారాయణ,షేక్ ముబారక్, చేగుంట సత్తి రెడ్డి,జనార్దన్ రెడ్డి,తూడి హర్షవర్ధన్ రెడ్డి, చింత కింది లింగం, చిలుక, అశోక్ రెడ్డి ఎల్లారెడ్డి, ఆనంద్ చారి, బంగారి,గోరిట దామోదర్ రెడ్డి, భాస్కర్ గౌడ్,అబ్దుల్ వాసీఫ్,సయ్యద్ యహీయా, మల్లయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఘోర రోడ్డు ప్రమాదం లారీని డికోట్టిన ద్విచక్ర వాహనం భర్త మృతి భార్య పరిస్థితి విషమం

- జడ్చర్ల మండలంలోని గంగపూర్ శివారులో గల 167 వ జాతీయ రహదారిపై ఘటన
- మిడ్జిల్ మండలం రెడ్డి గూడ వాసులుగా గుర్తింపు

జడ్చర్ల డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)

ఆగి ఉన్న లారీని వెనక నుండి ద్విచక్ర వాహనం ఢీకొనడంతో భర్త అక్కడికక్కడే మృతి చెంది భార్య తీవ్ర గాయపడి పరిస్థితి విషమంగా ఉన్న ఘటన గురువారం రాత్రి జడ్చర్ల మండలం గంగాపూర్ శివారులోని ఆశ్రమం వద్ద చోటుచేసుకుంది మిడ్జిల్ మండలం రెడ్డి గూడా గ్రామానికి చెందిన జైపాల్ 50 అతని భార్య శౌరిలమ్మ 45 జడ్చర్ల లో తమ పనులు ముగించుకొని తమ ద్విచక్ర వాహనంపై తమ సొంత గ్రామమైన రెడ్డిగూడ కు బయలుదేరారు ఈ క్రమంలో గంగాపూర్ శివారులోని ఆశ్రమం వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుండి వేగంక వీరి ద్విచక్ర వాహనం ఢీకొనడంతో జైపాల్ అక్కడికక్కడే మృతి చెందాడు శౌరీలమ్మ తీవ్రంగా గాయపడింది దీంతో స్థానికులు 108



సహాయంతో జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం వైద్యుల సూచన మేరకు శౌరీలమ్మను జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు ఆమె పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదాన్ని గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంటుంది

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తాం 9వ వార్డ్ కౌన్సిలర్ చైతన్య చౌహాన్

జడ్చర్ల డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో నిజమైన అర్హులకు 100% ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తామని జడ్చర్ల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ చైతన్య చౌహాన్ అన్నారు గురువారం మున్సిపాలిటీలోని తొమ్మిదో వార్డులోని విజయనగర్ కాలనీలో అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ ఇండ్ల సర్వేయర్ల యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. ఈ సర్వే తో సొంతింటి కల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల్లో ఆశలు చిగురుస్తున్నాయని దీంట్లో భాగంగానే సర్వే నిర్వాహణకు వచ్చిన అధికారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ప్రజలు లబ్దిదారులు సంబంధిత పత్రాలు అందించి తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారని తెలిపారు ఇందిరమ్మ ఇండ్ల పథకం సర్వే సర్వే గంగా కొనసాగుతుందని క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి నిజమైన లబ్దిదారులకు 100% ఇంద్రమాండ్లు అందజేస్తామని కౌన్సిలర్ చైతన్య చౌహాన్ అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు శేఖర్ సూర్య చౌహాన్ సాయిబాబా జగన్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

రాయపోల్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి



రాయపోల్ మండల కేంద్రానికి చెందిన బొడ్డు కిష్టయ్య అనే రైతు యొక్క వ్యవసాయ పొలం వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ గురై ఎద్దుమృతి చెందడం వల్ల తీవ్ర నష్టం వాటిల్లడం జరిగింది ఈ ప్రమాదంలో నష్టపోయిన బాధితుడు బొడ్డు కిష్టయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు

# పిఆర్ టియు టిఎస్ జిల్లా మహిళా ప్రతినిధిగా ప్రమోదిని

మెదక్ (ప్రజాజ్యోతి )



సంఘపటిష్టతకు ఎనలేని కృషి చేస్తున్న శ్రీమతి ప్రమోదిని ని జిల్లా మహిళా విభాగం ప్రతినిధిగా జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు సుంకరి కృష్ణ , సామ్యాయక్ గురువారం ప్రకటించారు.పిఆర్ టియు సంఘంలో మనోహరాబాద్ మండల ప్రధాన కార్యదర్శిగా గత రెండు దశాబ్దాలుగా సంఘంలో వివిధ పదవులు నిర్వహించి తనను మహిళా విభాగం ప్రతినిధిగా నియమించినందుకు జిల్లా శాఖకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో సంఘ పటిష్టతకు మహిళల ప్రాతినిధ్యానికి కృషి చేస్తానని త్వరలోనే మా సంఘం ద్వారా ఉమ్మడి సర్వీసు సాధిస్తామని ప్రమోదిని తెలిపారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

- చెట్ల గౌరవరం కు చెందిన ప్రవీణ్ మృతి పట్ల పలువురి నాయకుల సంతాపం
- ప్రవీణ్ ముదిరాజ్ మృతితో గ్రామంలో గ్రామస్తుల కంటతడి



మనోహరాబాద్, డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి )

మండలంలోని చెట్ల గౌరారంకు చెందిన వ్యక్తి ప్రవీణ్ ముదిరాజ్ అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల గ్రామంలో విషాదఛాయల్ అలుముకున్నాయి. గురువారం అంత్యక్రియల్లో భాగంగా కొండాపూర్ గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు చింతల బాబు ముదిరాజ్ కంటతడి పెడుతూ శోక సముద్రంలో మునిగిపోయారు. తనకు వెన్న అంటూ ఉంటూ కుడి భుజం లో పనిచేసిన చెట్ల గౌరారం కు చెందిన ప్రవీణ్ మృతి చెందడం పట్ల పలువురు నాయకులు వ్యక్తం చేశారు. చెట్ల గౌరారం గ్రామం తో పాటు ప్రవీణ్ ఎన్నో మంచి సేవలు అందించిన వ్యక్తిగా పేరు పొందాదని ప్రవీణ్ మృతి పట్ల పలువురు నాయకులు ద్రిక్పాంతి వ్యక్తం చేశారు. చెట్ల గౌరారం చెందిన ప్రవీణ్ గుండెపోటుతో మరణించడం ఎంతో బాధాకరమని గ్రామానికి చెందిన నాయకులు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. చిన్న వయసులో చనిపోవడం ఎంతో బాధాకరమని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు.

## ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**-ప్రత్యేక అధికారి బి.అరుణ రెడ్డి**



విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని ప్రత్యేక అధికారి డిప్యూటీ కలెక్టర్ బి.అరుణ రెడ్డి అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని ప్రత్యేకాధికారి డిప్యూటీ కలెక్టర్ బి. అరుణ రెడ్డి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను వినియోగించుకొని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, వసతి గృహ పర్యవేక్షకులు శ్రద్ధ వహించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ తరంగిణి పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి చీరల పంపిణీ



**నాగర్ కర్నూల్, డిసెంబర్ 11(ప్రజా జ్యోతి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ సిబ్బంది కి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొత్త శ్రీనివాసులు, జక్కా రాజ్ కుమార్ రెడ్డి,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఈ నెల15వ తేదీన క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేద్దాం

**గద్వాల్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 12:**



వనపర్తిలో డిసెంబర్ 15 వ తేదీన శ్రీ లక్ష్మీకృష్ణ గార్డెన్స్ లో ఆదివారం సాయంత్రం నిర్వహించే క్రిస్మస్ వేడుకలనువిజయవంతం చేయాలని వనపర్తి జిల్లా చైర్మన్ రెవ.కేపీ.ఐజాక్ ఒక ప్రకటన తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య ప్రసంగీకులు పాస్టర్ జాన్ వెస్లీ, హోసన్న మినిస్ట్రీస్ రాజమండ్రి, స్తుతి ఆరాధన రెవ.బి.యస్ పరంజ్యోతి మహబూబ్ నగర్ హాజరవుతారు. ఈ కార్యక్రమంలో క్రిస్మస్ పాటలు. ఆరాధన. శక్తివంతమైన క్రిస్మస్ సందేశం. క్రిస్మస్ కేక్ కటింగ్. కార్యక్రమాలు జరుగును ముఖ్య అతిథులు తూడి మేఘారెడ్డి వనపర్తి ఎమ్మెల్యే, శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ యార్డ్ చైర్మన్ వనపర్తి, ఎన్ సి ఏ.జేఏసీ రాష్ట్ర నాయకులు రెవ .కే.టీ.మార్టిన్ లూథర్, పాస్టర్ ఆర్.శాస్త్రి. ఆర్ జె.ప్రభాకర్, బ్రదర్ అర్జున్, బ్రదర్ గంధం నాగరాజు ఆయా చర్చ్ పాస్టర్స్, సంఘ పెద్దలు పాల్గొంటారు.

## మీ సేవ ద్వారా మరో తొమ్మిది రకాల సేవలు అదనపు కలెక్టర్ కె. సీతారామారావు

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 12 ప్రజా జ్యోతి**



మీ సేవ ద్వారా మరో తొమ్మిది రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయని ఇప్పటివరకు తహసిల్దార్ కార్యాలయాల్లో అధికారులు సిబ్బంది ద్వారా అందుతున్న తొమ్మిది రకాల సేవలను ఇకనుంచి మీసేవ ద్వారా అందించేందుకు వీలుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మీసేవ కేంద్రాలు తగిన చర్యలు తీసుకోవాలని పౌరులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సీతారామారావు గురువారం ప్రకటనలో ఆదేశించారు. 1.గ్యాప్ సర్టిఫికెట్(రెవిన్యూ శాఖ),2.పౌరుడి పేరు మార్పు (రెవెన్యూ శాఖ),3. స్థానిక అభ్యర్థి సర్టిఫికెట్ (రెవెన్యూ శాఖ),4. మైనారిటీ సర్టిఫికెట్ (రెవెన్యూ శాఖ),5.సర్టిఫికెట్ల పునః జారీ (రెవెన్యూ శాఖ),6 క్రిమిరేయర్ మరియు నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్లు (రెవెన్యూ శాఖ),7.సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసుల మానిటరింగ్ సిస్టం, 8.వన్యప్రాణులచే మానవ హత్య, పశువుల హత్యలకు పరిహారం (అటవీ శాఖ),9.సామిల్ టింబర్ డిపో ఫ్రెష్ అండ్ రెన్యువల్ (అటవీశాఖ) పైన తెలిపిన 9 రకాల సేవలను జిల్లా ప్రజలకు సమర్థవంతమైన సేవలు మీసేవ అందించేలా చర్యలు చేపట్టి అందుకు అనుగుణంగా పర్యవేక్షణ చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సురేష్ కుమార్ ను అదనపు కలెక్టర్ ఆదేశించారు.

## అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని తక్షణమే అమలుపరచాలి

**నాగర్ కర్నూల్ (టౌన్), డిసెంబర్ 12 ప్రజా జ్యోతి**




అంబేద్కర్ పథకాన్ని తక్షమే అమ్ములు ప్రచారని డి.ఎస్.పి.ఎస్ నాయకుడు డిమాండ్ చేశారు. అఖిల జాతీయ దళిత హక్కుల ఉద్యమం రెండవ జాతీయ మహాసభ కరపత్రాలను గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణాచారి భవన్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొమ్ము భరత్, బండి లక్ష్మీపతి మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారం చేపట్టిన తర్వాత దళితులకు రక్షణ కరువైందని అవమానాలు, దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు పెరిగిపోయాయని జంతువుల కంటే హీనంగా దళితులను హీనంగా చూస్తున్నారని గ్రామాలలో కుల ఘర్షణలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుతున్నారే తప్ప దళితుల అభివృద్ధికి పాటుపడిన పాపాన బిజెపి ప్రభుత్వం పోలేదన్నారు. కనీస వస్తువుల ధరలను నిత్యవసర ధరలను గ్యాస్ ధరలను పెట్రోల్ డీజిల్ ధరల పెరుగుదలకు అనుకూల విధానాలు అనుసరిస్తూ ఆ కంపెనీల లాభాల కోసం ప్రజల మీద భారాలను మోపుతూ అదాని,అంబానీ సేవలలో బడా పెట్టుబడిదారుల భూస్వాముల సేవలో నిమగ్నమైందని విమర్శించారు. మహాసభలను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నపాగ శ్రీనివాసులు, కొత్త బాలు,ఉషన్న,కొమ్ము వెంకటయ్య, శివ, శంకర్, స్వాములు, కృష్ణయ్య, శివయ్య,నిరంజన్, బాలస్వామిలు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన విద్యార్థినులు కోలుకున్నారు






**- కారకులైన వసతి గృహ వార్డెన్ సిబ్బందిని తొలగించి కొత్తవారిని నియమించాం**

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 12(ప్రజా జ్యోతి):**

గిరిజన సంక్షేమ వసతిగృహంలో అస్వస్థకు గురైన విద్యార్థినిలు కోలుకున్నారని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం తాండూర్ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమపాఠశాల ను స్థానిక శాసనసభ్యుడు బుయ్యని మనోహర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థుల అస్వస్థకు కారణమైన వార్డెన్ ను, ముగ్గురు వంట సిబ్బందిని తొలగించి కొత్తవారిని నియమించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు. వసతి గృహాల్లోని పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, అధైర్య పడకూడదని విద్యార్థులకు హామీఇచ్చారు. వంట కోసం, తాగునీటి నాణ్యతను పరిశీలించేందుకు 12 వేల హెచ్ టు ఎస్ టెస్ట్ వైల్ కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రతి పాఠశాలలో త్రాగునీటిలో ఏదైనా బ్యాక్టీరియా ఉన్నట్టు తెలుసుకోవడానికి ఇట్టి వైల్ ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనో హా ర్ రెడ్డి మాట్లాడుతూ.. వసతి గృహంలో బాలికలు అస్వస్థకు గురి కావడంతో జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. వసతి గృహం బాలికలకు అండగా ఉంటామని, ఇప్పటికీ బాలికలందరూ కోలుకున్నారని, వైద్యుల పర్యవేక్షణలో వారికి చికిత్సలు చేయడం జరిగింది అని తెలిపారు. తనిఖీలో గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ , కౌన్సిలర్ రత్నమాల, తహసిల్దార్ తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన గడువులోగా వ్యవసాయ గణన పూర్తి చేయాలి

**– సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 12(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా వ్యవసాయ గణన పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 11వ ప్రపంచ వ్యవసాయ గణనపై రెండవ దఫాగా క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ.... జిల్లా పరిధిలోని రెవెన్యూ గ్రామం యూనిట్ గా తీసుకొని సర్వే నంబర్ల వారిగా పంట సాగు వివరాలు సేకరించాలన్నారు.నీటిపారుదల, రైతు సామాజిక, ఆర్థిక స్థితిగతులు, రుణాల సేకరణ రైతులు వ్యవసాయ శాఖలో అనుసరిస్తున్న వివిధ పద్ధతులు, ఎరువులు, పురుగు మందుల



వినియోగం తదితర వివరాలను మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎలాంటి పొరపాటు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని ఆయన తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిపిఓ అశోక్ , వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, ప్లానింగ్ స్టాటికల్ అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

**కొడంగల్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి న్యూస్**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కలెక్టర్ ప్రతీక్ జైన్ బుధవారం పరిశీలించారు. కొడంగల్ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధి లో వార్డ్ నెంబర్ 8 నందు ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్



చేశారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో కోడంగల్ మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరూ ఆరోగ్యంగానే ఉన్నారు

**-ప్రతి విద్యార్థికి మేము అండగా ఉంటాం**

**-తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**తాండూర్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి :**

తాండూరు పట్టణం సాయిపూర్ లో కొనసాగుతున్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులు అందరు కూడా ఆరోగ్యంగానే ఉన్నారని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. గత రెండు రోజుల క్రితం జరిగిన ఘటనపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆరా తీశారు . వసతి గృహంలో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటనపై విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి ఆరోగ్య పరిస్థితులపై స్వయంగా తెలుసుకొని ధైర్యంగా ఉండాలని విద్యార్థులకు భరోసా కల్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కలిసి మీడియాతో మాట్లాడుతూ హాస్టల్ లో జరిగిన సంఘటన చాల బాధాకరమని గుర్తు చేశారు. ప్రతిపక్ష నాయకులు దీనిని రాజకీయం చేస్తూ రాజకీయ లబ్ది పొందలనుకోవడం అవమానకరమన్నారు.విద్యార్థులు అందురూ కూడ ఆరోగ్యంగా ఉన్నారని ఏ విధంగా కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. అంతే కాకుండా జిల్లా కలెక్టర్ గత మూడు రోజులుగా స్వయంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. వసతి గృహంలో నిర్లక్ష్యం వహించిన వార్డెన్ తో పాటు ముగ్గురు వంట సిబ్బందిని తొలగిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. అస్వస్థతకు గురైన విద్యార్థులను హాస్పిటల్ లో



చేర్పించటంతోనే మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని చెప్పారు. హాస్టల్ వాతావరణంలోనే ఉంచి పూర్తిగా నాణ్యమైన చికిత్స అందిస్తున్నామన్నారు పిల్లలందరూ ప్రస్తుతం క్షేమంగా ఉన్నారని ఎవ్వరికైనా అత్యవసరం అయితే జిల్లా ఆస్పత్రిలో ఉంచి వైద్య సేవలు అందిస్తామన్నారు.పిల్లలకి ప్రతి రోజు నాణ్యమైన ఆహారం అందించడం కోసం ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉందని దీనిలో భాగంగానే ఇప్పటికే మెస్ ,కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. మీడియా కవరేజ్ కోసమే ప్రతిపక్ష నాయకుల తాపత్రయం ఉందనేది యావత్ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. పిల్లలందరూ కూడ దేవుళ్ళతో సమానమని, ఇలాంటి విషయాల్లో రాజకీయం చేయడం మంచిదికాదని ప్రతిపక్ష నాయకులు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## సీఎం కప్ కబడ్డీ లో పెద్దూరు కు ప్రథమ స్థానం



**నాగర్ కర్నూల్, డిసెంబర్ 12 ప్రజా జ్యోతి**

సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా తెలకపల్లి మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి.ఈ పోటీలో మండల పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన యువత సత్తా చాటారు మండల స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో కబడ్డీలో తెలకపల్లి జట్టుపై పెద్దూరు జట్టు గెలిచి ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైంది.మరోవైపు వాలీబాల్ లో గౌరెడ్డి పల్లి జట్టుతో తలపడి ద్వితీయ స్థానంలో నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డికి జన్మదినోత్సవ శుభాకాంక్షల వెల్లువ



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 12( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

ఎమ్మెల్సీ కుచుకుళ్ల దామోదర్ రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం పలువురు నాయకులు, యూత్ నాయకులు శ్రేయోభిలాషులతో శుభాకాంక్షల వెల్లువ కొనసాగింది. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ కుమార్,అబ్దుల్ వాసిఫ్, సెహ్వాగ్, మర్యాద పూర్వకంగా ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్చాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల కొరకు ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి వారిని కోరారు.జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన వినోద్ కుమార్ ను ఆయన అభినందించారు. శుభాకాంక్షలు తెలిపిన కార్యక్రమంలో యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## భేడీల భారంతో గుప్పెడు గుండెకు నొప్పి

**దుద్యాల్ డిసెంబర్ 12 ప్రజాజ్యోతి:**

ఫార్మా వ్యతిరేక ఉద్యమంలో ప్రభుత్వ అధికారులు పై దాడి కేసులో సంగారెడ్డి కర్మాగారం లో ఉన్న దుద్యాల్ మండల పరిధిలోని పులిచెర్లకుంట తండా కు చెందిన రైతు హిర్య నాయక్ కు గుంటపోటు రావడంతో జైలు అధికారులు బేడీలతో రైతును



ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. గుప్పెడు భారంతో గుండె నొప్పికి గురి అయిన రైతును హంతకుని మాదిరిగా చేతులకు బేడీలు బిగించడం ఏంటని, సరే నిందితుడు అయి ఉండొచ్చు కోర్టు ప్రొసీజర్స్ ఫాలో కావాల్సిందే కానీ,ముందే గుండె నొప్పితో బాధపడుతున్న రైతు ఎక్కడ తప్పించుకుని వెళ్ళిపోతాడు అని ఏ మాత్రం అధికారులకు కనీస మానవత్వం కూడా ఉండదా అని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## పిల్లల ఆరోగ్యంతో చెలగాటమాడడం సరికాదు

బొంరాస్ పేట్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి:



బొంరాస్ పేట్ మండల టిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.. తాండూర్ ట్రైబల్ గర్ల్స్ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ తో బాధపడుతున్న 30 మంది విద్యార్థులకు ఏది జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాలి, వారికి ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ,గత పది సంవత్సరాలలో ప్రజలు పిల్లలకు హాస్టల్లో పంపియాలని చాలామంది మా దగ్గరికి వచ్చేవాళ్లు ప్రస్తుత ప్రభుత్వంలో హాస్టల్స్ లో ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు హాస్పిటల్ పాలవడం చాలా బాధాకరం కాంగ్రెస్ ప్రభుత్వం పిల్లలు జీవితాలతో చెలగాటం ఆడడం సరికాదన్నారు. ప్రభుత్వం విద్యార్థుల విషయంలో తన వైఖరిని మార్చుకోవాలని గుర్తు చేశారు.

## సీఎం కప్ క్రీడా పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థులు



తాండూర్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి:

తాండూర్ నియోజకవర్గం స్థాయిలో జరుగుతున్న క్రీడా పోటీలలో జినుగుర్తి గేట్ సమీపంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల విద్యార్థులు సీఎం కఫ్ క్రీడా పోటీలలో భాగంగా జరిగిన కబాడి పోటీలలో తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి పొందడం గర్వకారణం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో జరిగిన క్రీడా పోటీలలో విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించడంలో పిఈటి యాదగిరి కృషి ఎంతగానో ఉందని అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా మంచి ప్రతిభ కనపరచడంతోనే సీఎం కఫ్ ను సాధించడం చారిత్రాత్మకమన్నారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో విద్యను అభ్యాసిస్తున్న విద్యార్థులు దేంట్లో కూడా దగ్గరని ధీమా వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్తాటికొండ స్వప్న,ఎంపీడీవో విశ్వప్రసాద్, పిఈటి యాదగిరి ప్రజాప్రతినిధులు అధికారులు ఉన్నారు.

## ఘనంగా గోవాలో మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు

–సొసైటీ చైర్మన్, సొసైటీ వైస్ చైర్మన్, ఏఎంసి వైస్ చైర్మన్



బషీరాబాద్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిజాపురం మాధవరెడ్డి జన్మదిన వేడుకలు గోవాలో గురువారం రోజు సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఏం సి వై చైర్మన్ చందర్ నాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డికి ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించి కేక్ కట్ చేపిచ్చి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, శంకర్ రెడ్డి, ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పై దాడి సరికాదు సినీ నటుడు మోహన్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ కు వినతి
- టీయూడబ్ల్యూజే (ఐజేయు)
- జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్

వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 12(ప్రజా జ్యోతి):



న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడం సరైన పద్ధతి కాదని టీ అన్న యూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్ అన్నారు. గత మూడు రోజుల క్రితం సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్టుల పై దాడి చేయటాన్ని వ్యతిరేకిస్తూ, మోహన్ బాబు పై కేసు నమోదు చేయాలని కోరుతూ గురువారం వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ను ఆయన ఛాంబర్ లో కలిసి టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా శాఖ తరుపున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యూస్ కవరేజ్ కు వెళ్లిన జర్నలిస్టు లపై మోహన్ బాబు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కుటుంబ ఇంటి పంచాయతీ ఏమైనా ఉంటే ఇంట్లోనే పంచాయతీ చేసుకోవాలని బయటకు వచ్చి పంచాయతీ పెడితే తప్పక న్యూస్ కవర్ చేస్తారని, న్యూస్ కవర్ కు వచ్చిన వారి పై దాడి చేసి మోహన్ బాబు విలువలు పోగొట్టుకున్నారన్నారు. మోహన్ బాబు పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున్న నిరసనలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఎం.వైద్యనాథ్, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు గిరీష్ స్వామి, జిల్లా కోశాధికారి కె. రాఘవేందర్, నాయకులు అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ పార్క్, ఏకో టూరిజం అభివృద్ధి కై ప్రతిపాదనలు!

- కొత్తూరు, అప్పయ్యపల్లి రిజర్వ్ ఫారెస్ట్ తనిఖీ చేసిన చీఫ్ కన్జర్వేటర్ ప్రియాంక వర్గీస్

కొడంగల్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి న్యూస్



గురువారం చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ చార్మినార్ సర్కిల్ అధికారి ప్రియాంక వర్గీస్ కొడంగల్ నియోజకవర్గం లోని బొంరాస్పేట్ మండల రిజర్వ్ ఫారెస్ట్ మరియు కొత్తూరు సెంట్రల్ నర్సరీ అప్పయి పల్లిరిజర్వ్ ఫారెస్ట్ లను సందర్శించారు. బొమ్మిరాస్పేట్ మండల రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతం అర్బన్ పార్క్ మరియు ఎకో టూరిజం అభివృద్ధికి అనువుగా ఉందని ఆ ప్రాంతంలో అర్బన్ పార్క్' ఎకో టూరిజం అభివృద్ధికై ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. అటవీ ప్రాంతంలో అర్బన్ పార్క్ అభివృద్ధి తో పాటుపక్కనే ఉన్న బొంరాస్పేట్ చెరువు లో వాటర్ స్పోర్ట్స్ ప్రతిపాదనలు కూడా అవసరమని అధికారులకు సూచించారు. కొత్తూరు సెంట్రల్ నర్సరీని సందర్శించి ఆ నర్సరీలో రాబోయే వర్షాకాలానికి చందనం మొక్కల ను పెంచి రైతులకు అందే విధంగా చూడాలని ఆదేశించారు. కొత్తూరు గ్రామ ప్రజలకు ఉపయోగపడే మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవాలని నర్సరీ యొక్క స్థాయిని మరింతగా పెంచాలని ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను జాగ్రత్తగా సంరక్షించాలని రంగురంగుల భోగం విలియా మొక్కలను నాటడం ద్వారా రోడ్డుకు ఇరువైపులా మరింత అందాన్ని చేకూర్చాలని హెచ్ఎండిఏ అధికారులకు సూచించారు. అబ్బాయి పల్లి రిజర్వ్ ఫారెస్ట్ లో చేపట్టిన ప్లాంటేషన్ను సందర్శించారు. సరైన అటవీ మొక్కలు మంచి ఎత్తులో ఉన్న మొక్కలను నాటాలని హెచ్ఎండి అధికారులను ఆదేశించారు: అనంతరం కొడంగల్ నియోజక వర్గ కేంద్రంలో గల కడ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతి జైన్ మరియు కడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి , డీఎఫ్ ఓ జ్ఞానేశ్వర్, కోడంగల్ మునిసిపల్ కమిషనర్ బలరాం నాయక్ తో పాటు తదితర ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమై కొడంగల్ లోని వివిధ అటవీ శాఖ అభివృద్ధి పనుల గురించి చర్చించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సవిత, శ్యామ్ కుమార్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మరియు సెక్షన్ ఆఫీసర్లు బీట్ ఆఫీసర్లతో పాటు తదితర ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాలస్వామి విగ్రహాన్ని పునః ప్రతిష్టాపన చేయాలి

- రెండున్నర దశాబ్దాల క్రితం ఆలయంలో చోరీకి గురైన విగ్రహం
- విగ్రహాన్ని కోర్టు ద్వారా గ్రామ పెద్దలకు అప్పగించిన జరగని విగ్రహ ప్రతిష్టాపన
- శ్రీ వేణుగోపాల స్వామి భక్త బృందం సభ్యులు

పరిగి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):



పరిగి మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులో గల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో విగ్రహాన్ని పునః ప్రతిష్టాపన చేసుకుని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మన హిందూ బంధువులందరిది అని శ్రీ వేణుగోపాల స్వామి భక్త బృందం సభ్యులు తెలిపారు. గతంలో దేవాలయానికి సంబంధించిన భూములలో పంటలు పండించుకున్న రైతులు కొంత దాన్యాన్ని దేవునికి సమర్పించి రెండు మూడు రోజులపాటు జరిపే ఉత్సవాలలో పూజా కార్యక్రమాలు, జాతర, రథోత్సవం, భజనలు, నిర్వహించేవారని జాతరకు వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేవారని తెలిపారు. రెండున్నర దశాబ్దాల క్రితం ఆలయంలో విగ్రహం చోరీకి గురైన తర్వాత విగ్రహాన్ని కోర్టు ద్వారా గ్రామ పెద్దలకు అప్పగించినప్పటికీ ఇప్పటివరకు విగ్రహ ప్రతిష్టాపన చేయకుండా దశాబ్దాలుగా కాలయాపన చేస్తూ ధార్మిక కార్యక్రమాలకు, పూజా కార్యక్రమాలకు అలాగే ఉత్సవాలకు దూరంగా ఉండడం చాలా బాధాకరం అని తెలిపారు. ప్రభుత్వము, దేవాదాయ శాఖ అధికారులు, పట్టణ వాసులతో కలిసి త్వరిత గతిన దేవాలయంలో విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమాన్ని చేపట్టి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాన్ని ధార్మిక కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని శ్రీ వేణుగోపాల స్వామి భక్త బృందం సభ్యులు కోరారు.

# జిల్లా స్థాయి ప్రాజెక్టులో వింటేజ్ విద్యార్థులు.







మొమిన్ పేట్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా ప్రవేశ పెట్టిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ వికారాబాద్ జిల్లా కొత్తగాడి గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మొమిన్ పేట్ మండల కేంద్రంలోని వింటేజ్ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు దాదాపు 20 మంది విద్యార్థులు ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. తమ పాఠశాల నుండి నేర్చుకున్నటు వంటి సహజ వ్యవసాయం, మురుగునీటి పారిశుధ్యం, సాటిలైట్ కమ్యూనికేషన్, ఆటోమేటిక్ డ్రైనేజీ క్లీనర్, డ్రిప్ ఇరిగేషన్, హైడ్రాలిక్ ప్రెషర్, వంటి కార్యక్రమాలు సమావేశంలో ప్రదర్శించడం తో జిల్లా విద్యాధికారి రేణుకా దేవి తో పాటు, ఉన్నతా ధికారులు విద్యార్థులు చేసిన ప్రయోగానికి వీక్షించడం జరిగింది. ఈ కార్య క్రమంలో జిల్లా స్థాయి అధికారులు వింటేజ్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునికి సన్మానం

బొంరాస్ పేట్ డిసెంబర్ 12 ప్రజాజ్యోతి:

ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన బొంరాస్ పేట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గంగి శెట్టి విజయ్ కుమార్ ను కొడంగల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి శ్రీను ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ పార్టీ ఇచ్చే కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అందర్నీ కలుపుకొని ముందుకు సాగాలని చెప్పారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొనటం జరిగింది.



## వికారాబాద్ లో మాజీ మంత్రులు సబితారెడ్డి సత్యవతి రాథోడ్ ల అరెస్టు





- ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుంది
- ఆస్పత్రులు ఉండగా వసతి గృహంలోనే చికిత్సలు ఎందుకు నిర్వహిస్తున్నారు
- పాలన చేతకాక ప్రతిపక్షాలపై నేపం
- తాండూర్ హాస్టల్ విద్యార్థినిల పరామర్శకు వెళ్తున్న మాజీ మంత్రులను అరెస్ట్ చేసిన పోలీసులు

వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 12(ప్రజా జ్యోతి):

రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్ లు అన్నారు. గురువారం తాండూర్ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ కు గురైన విద్యార్థులను పరామర్శించడానికి వెళుతున్న మాజీ మంత్రులను ఎన్నపల్లి చౌరస్తా దగ్గర డీఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన మాజీ మంత్రులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప ఆశయంతో ప్రారంభించి లక్షలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దుతున్న గురుకులాలపై ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తూ,నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతోందని అన్నారు. విద్యార్థినిల రక్త నమూనాల శాంపూల్స్ ను గుట్టుచప్పుడు కాకుండా ప్రహరీ గోడలపై నుండి ఎందుకు తరలిస్తున్నారని ప్రశ్నించారు. 6 మంది విద్యార్థినిలు కలుషిత ఆహారంతో తీవ్ర అస్వస్థతకు గురి కాగా మరో 36 మంది అస్వస్థతతో హాస్టల్ లోనే చికిత్స పొందుతు న్నారన్నారు. పాఠశాలల సందర్శనకు ఒక ఎమ్మెల్యేగా వెళ్లే హక్కు లేదా.. ఎమ్మెల్సీగా ఉన్న సత్యవతి రాథోడ్ ని కూడా అడ్డుకొని,స్థానిక ఎమ్మెల్యే తమ్ముడిని,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లను, అకాంగ్రెస్ పార్టీ నేతలను ఎలా అనుమతిస్తారు.... స్థానికులు కాబట్టి పంపాము అంటే తాను కూడా ఈ గడ్డపై పుట్టిన బిడ్డనే కదా అన్నారు. కంచెలు లేని ప్రజా పాలన అంటూ విద్యార్థుల పరామర్శ కు పోతే అడ్డంకులు ఎందుకు, అక్రమ అరెస్టులు ఎందుకు అన్నారు. వరుసగా రాష్ట్ర వ్యాప్తంగా ఇన్నీ సంఘటనలు జరుగుతున్న ప్రభుత్వంలో చలనం లేదన్నారు. విద్యా శాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి ఏనాడు కూడా విద్య శాఖపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. అస్వస్థతకు గురైన అమ్మాయిలను ఆస్పత్రులకు తీసుకెళ్లి మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.పాలన చేతకాక ప్రతిపక్షాలపై నెపం వేయటం సరికాదు,ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి నాసిరకం ఆహార పదార్థాలను అరికట్టాలని హితవు పలికారు. ప్రభుత్వం భేషజాలకు పోవొద్దు... పిల్లల ప్రాణాలతో చేలగాటం ఆడవద్దు. విద్యార్థులకు ఎం జరిగిన ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. వారి వెంట వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మాజీ బీసీ కమిషన్ మెంబర్ శుభప్రద పటేల్ స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## అల్లాపూర్ గ్రామ పంచాయతీ నిధుల అవకతవకలపై విచారణ చేపట్టాలి

-ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన అల్లాపూర్ మాజీ సర్పంచ్ భర్త



తాండూర్ డిసెంబర్ 12 ప్రజాజ్యోతి:

తాండూర్ మండలం అల్లాపూర్ గ్రామ పంచాయతీలో నిధుల అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలనిఅల్లాపూర్ మాజీ సర్పంచ్ భర్త యాదయ్య గౌడ్ ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఉన్న నిధులను చేయని పనులకు కూడ చేసినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి పంచాయతీ నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని ఉన్నత అధికారులకు సైతం ఫిర్యాదు చేస్తానని గుర్తు చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని పెట్టాలి

-తహశీల్దార్ వెంకటేష్



బషీరాబాద్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి

విద్యార్థినులకు అందించే హారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బషీరాబాద్ తాసిల్దార్ వెంకటేష్ అన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలో కేజీబీవీ, ఎస్సీ, బిసి, హాస్టల్ ను గురువారం రోజు తాసిల్దార్ వెంకటేష్, ఎస్ఐ పి శంకర్, సందర్శించడం ఈ సందర్భంలో ఆయా హాస్టల్లో విద్యార్థుల గదులను, వంట గదులను, వండించే కూరగాయలను పరిశీలించడం జరిగింది, అనంతరం విద్యార్థులకు అందించే భోజనం మంచిగా వండుతున్నారా లేదా రోజు ఏమి వండి పెడుతున్నారు అని అడిగారు, మెనూ ప్రకారంగా ఉంటుందా అని విద్యార్థులకు అడగడం జరిగింది. ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బివిజి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం



తాండూర్ డిసెంబర్ 12ప్రజా జ్యోతి :-

తాండూర్ మండల గౌతాపూర్ గ్రామానికి చెందిన మ్యాతరి శిరీష అనే బాలిక అనారోగ్యంతో మృతి చెందారు.ఇట్టి విషయం తెలుసు కున్న తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జన్నే నాగప్ప బివిజి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ కు సమాచారం అందించడంతో తన వంతు సహాయంగా మృతురాలి అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందించారని చెప్పారు.